

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 16, జూన్ 2024 16 పేజీలు


# ఉమ్మడి జిల్లాలో కలెక్టర్ల బదిలీ

## వరంగల్‌కు సత్య శారదాదేవి

9లో

## హనుమకొండకు ప్రావీణ్య, ములుగు దివాకర, భూపాలపల్లికి రాహుల్ శర్మ






*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*
రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో నలుగురు కలెక్టర్లను బదిలీ చేశారు. వరంగల్ జిల్లా

- బ్లాక్‌లో పత్తి విత్తన ప్యాకెట్ల విక్రయాలు
- కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు
- నష్టపోతున్న రైతులు
- మామూళ్ల మత్తులో వ్యవసాయ అధికారులు



# పత్తి విత్తనాల బ్లాక్ దందా



*పరకాల- ప్రభాతవార్త:*
వానాకాలం సాగు సీజన్ ప్రారంభం కాగానే విత్తన వ్యాపారులు తమ చేతివాటం మొదలు పెట్టారు. కొన్ని బ్రాండెడ్ కంపెనీల విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ దందాకు తెరలేపారు. ఒక్కో పత్తి విత్తన ప్యాకెట్‌పై ఉన్న ధర కంటే ముడింతలు అదనంగా వసూలు చేస్తున్నారు. దిగబడులు అధికంగా వచ్చే బ్రాండెడ్ కంపెనీల విత్తనాల కొరత ఏర్పడిందని వ్యాపారులు, బ్లాక్ మార్కెట్‌కు తెరలేపుతున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల, పురుగు మందులపై ఉక్కుపాదం మోపుతున్న వ్యవసాయ శాఖ, పోలీష్ శాఖలు పత్తి, విత్తనాల బ్లాక్ మార్కెట్‌పై అధిక ధరలు విక్రయాలపై దృష్టి సారించడం లేదు. దీంతో పరకాల డివిజన్ పరిధిలో కొందరు దళారులు మార్కెట్‌లో పత్తి విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. పెరిగిన విత్తన ధరలతోనే ఇబ్బందులు పడుతున్న రైతులు బ్లాక్ దందాతో మరింత నష్టపోతున్నారు. పరకాల డివిజన్ పరిధిలో ఈ వానాకాలం సీజన్ గత సీజన్ కంటే ఎక్కువ ఎకరాల్లో సాగు అంచనాలు ఉండగా వీటిలో ఎక్కువ శాతం పత్తిని సాగు చేయనున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. డివిజన్ పరిధిలోని మండలాల్లో పత్తి అధికంగా సాగు చేస్తారు.అయితే కొన్ని బ్రాండెడ్ కంపెనీల పత్తి విత్తనాల స్టాకు తక్కువగా ఉందని ఆశించిన రీతిలో సరఫరా చేయలేకపోతున్నామని పత్తి విత్తనాల కంపెనీలు డీలర్లు చెప్పున్నారు. గత ఏడాది దిగుబడి ఎక్కువ వచ్చిన రకాలను రైతులకు ఇవ్వకుండా కృత్రిమ కొరత చూపుతూ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కొన్ని బ్రాండెడ్ కంపెనీల విత్తనాలకు మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. ఇదే అదునుగా డీలర్లు మార్కెట్‌లో ఆ విత్తనాలు అందుబాటులో ఉంచకుండా వ్యాపారులు

వివరాలు 8 లో..



# మావోయిస్టుల చర్యలను విఫలం చేసిన పోలీసులు



## వివరాలు వెల్లడించిన ములుగు ఎస్పీ శబరీష్



*ములుగుక్రైం, ప్రభాతవార్త :*
నిషేధిత సీపీఐ( మావోయిస్టు) సభ్యులు మందు పాతర అమరుస్తుండగా పోలీసులు పట్టుకున్నారని ములుగు జిల్లా ఎస్పీ జిల్లా శబరీష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులో గల వెంకటాపురం మండలం తడపాల అటవీ ప్రాంతంలో నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకు చెందిన వెంకటాపురం – వాజేడు ఏరియా కమిటీ, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీలకు చెందిన సభ్యులు, మిలీషియా సభ్యులు కలిసి కర్రెగుట్టలపై తడపాల గ్రామాలకు వెళ్ళే కాలిబాట దారిలో మందుపాతరలను అమరుస్తున్న క్రమంలో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులను గమనించి పారిపోతుండగా గ్రహించిన పోలీసులు అప్రమత్తం అయ్యి ఇద్దరు మహిళలు, నలుగురు వ్యక్తులను

16 పేజీలో

# ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## చీఫ్ కమీషనర్ నవీన్ మిట్టల్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*
రాష్ట్రంలోని జిల్లాలలో ఉన్న పెండింగ్ దరఖాస్తులను త్వరగా ఎలాంటి తప్పిదాలు జరగకుండా వాటిని పరిష్కరించాలంటూ శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లను ఆదేశించారు. సీసీఎల్‌ఏ మాట్లాడుతూ భూముల మార్కెట్ ధరలను సవరించడానికి మండలాల పరిధిలో ఆర్డీవో చైర్మన్‌గా తహసీల్దార్లు, ఎంపిడివోలు, సబ్ రిజిస్ట్రార్లు సభ్యులుగా కమిటీలు ఏర్పాటుచేయాలని అలాగే పట్టణ ప్రాంతాలలో అదనపు కలెక్టర్లు చైర్మన్ మున్సిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు,

ధరణి

16లో

# గుట్కాతో యువత బంగారు భవిష్యత్తు అంధకారం

- జిల్లాలో యదేచ్ఛగా గుట్కా అమ్మకాలు
- గుట్కా వ్యాపారితో అధికారుల కుమ్మక్కు
- స్కూటి డిక్కిలో పెట్టి మహిళల వ్యాపారం
- ఇతర జిల్లాల నుండి మానుకోటకు దిగుమతి
- జిల్లా నుండి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు




2లో..

# గుట్కాతో యువత బంగారు భవిష్యత్తు అంధకారం

మొదటి పేజి తరువాయి :

మహబూబాబాద్, ప్రభాతవార్త

ప్రభుత్వ నిషేదిత గుట్కా, అంబర్, పాన్‌బార్‌లు జిల్లాలోని అక్రమ వ్యాపారులు యదేచ్ఛగా విక్రయిస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి హానికరం అని రాష్ట్ర ప్రభుత్వం వాటిని నిషేదిస్తే కొంతమంది వ్యాపారులు డబ్బుకు కక్కుర్తిపడి వాటిని ఇతర రాష్ట్రాల నుండి తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. సదరు గుట్కా వ్యాపారి అధికారులతో కుమ్మక్కై ఇదంతా నడిపిస్తున్నాడనేది సమాచారం. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి గుట్కా పాకెట్‌లను జిల్లాకు తీసుకొచ్చి ఇక్కడి నుండి మండలాలకు, గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. గుట్కా అక్రమ వ్యాపారం చేసే బడా వ్యాపా రుల సతీమణిలు సైతం వారివారి స్కూటి డిక్కిలో పెట్టుకొని చిరు వ్యాపారులైన పాన్ డబ్బాల వారికి, కిరాణ దుకాణాదారులకు విక్రయి స్తున్నారు. హోల్‌సెల్‌లో ఒక్కొ పాకెట్‌కు గతంలో రూ.130కి ఇవ్వగా ఇప్పుడు రూ.150 నుండి 200 చొప్పున విక్రయిస్తున్నారు. అధిక ధరలు ఉన్నాయని ప్రశ్నించగా పై అధికా రులకు మేము చెల్లించాల్సి ఉంటు ందని బహటంగానే చెబుతున్నారు. రిటైల్‌లో ఒక్కొ పాకెట్‌కు రూ.15 నుండి 30వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. దీంతో జిల్లాలోని యువత గుట్కా, అంబర్‌లకు బానిస తమ బంగారం లాంటి జీవి తాలను అర్థాయిశ్శుతో ముగిస్తున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు చొరవ చూపి అక్రమ గుట్కా, అంబర్ వ్యాపారులను అరికట్టి యువతకు విముక్తి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



# వెంకటాపూర్‌లో బడిబాట స్పెషల్ డ్రైవ్

### ఇంటింటా ప్రచారం నిర్వహణ చేస్తున్న టీచర్లు
### విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న
### ప్రైమరీ, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ బృందం

ములుగు, జూన్ 15, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు శనివారం బడి బాట ప్రోగ్రాం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జూన్ 2 వ తేదీన తెలంగాణ ఆవిర్భావం అయిన తరువాతం ఎన్నికల కౌంటింగ పూర్తి అయిన మరుసటి రోజున 6వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర మంతటా బడి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల 12 వ తేదీన పాఠశాలలు పున: ప్రారంభమయ్యాయి. అదే రోజు నుండి విద్యార్థుల కోసం ఇంటింటా సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో అటు సర్వే తో పాటు ఇటు విద్యార్థుల నమోదుకు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రంల ఆధ్వర్యంలో రెండు పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎండను సైతం లెక్కచేయక గ్రామంలో ఇంటింటా తిరుగుతూ 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల నమోదుకు పాటుపడుతున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా విద్యా బోధన జరుగుతుందని అన్నారు. డిజిటల్ తరగతులు బోధనతో



పాటు ఆటలు, పాటలు నేర్పుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తున్నామని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ఉచిత విద్యను అందిస్తుందని, స్కూల్ యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, సిఎం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడి గ్రుడ్లు, రాగి జావ అందజేసి వారిని శారీరకంగా, మానసికంగా ధృడంగా తీర్చిదిద్దుతూ విద్యావంతులను చేస్తున్నామని వారు వివరించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఉపాధ్యాయులు జనగాం బాబురావు, అంబేద్కర్, ఫిరోజ్, శ్రీనివాస్, మహేష్, కిరణ్, సంధ్య, ఓదెల వేణుగోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున, సీఆర్పీ కుమార్ పాడియా, రికార్డు అసిస్టెంట్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సంధ్యా రాణి టీచర్ వెంకటాపూర్ పాఠశాలకు రావడం విద్యార్థుల అదృష్టం

### స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం టి. రాధిక
### ప్రైమరీ స్కూల్ హెచ్ఎం పెండ్యాల సలేంద్రం
### అంబేద్కర్ అవార్డు గ్రహీత జనగాం బాబురావు

వెంకటాపూర్, జూన్ 15, ప్రభాతవార్త :

స్కూల్ అసిస్టెంట్ తెలుగు పండిట్‌గా సంధ్యా రాణి టీచర్ వెంకటాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు బదిలీపై రావడం విద్యార్థులు వారి తల్లిదండ్రుల అదృష్టమని సీనియర్ ఉపాధ్యాయులు జనగాం బాబురావు, పెండ్యాల సలేంద్రం అన్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో సంధ్యా రాణి టీచర్ మల్లంపల్లి స్కూల్ నుండి వెంకటాపూర్ స్కూల్‌కు బదిలీపై వచ్చారు. ఈ మేరకు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక ఆధ్వర్యంలో స్వాగతం పలుకుతూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో నిబద్ధత కలిగిన ఉపాధ్యాయురాలు ఎంతో మందిని ఉత్తములుగా తీర్చిదిద్దారని అన్నారు. తన సర్వీసులో పని చేసిన పాఠశాలల్లో ఎలాంటి రిమార్కు లేకుండా విధులు నిర్వర్తించారని, వేలాది మంది విద్యార్థులకు వినూత్న బోధన చేసి మంచి భవిష్యత్తును అందజేశారని వారు తెలిపారు. సమయ పాలన పాటిస్తూ విద్యార్థులకు వ్యక్తిగత శ్రద్ధతో బోధన చేసి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిందని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు జనగాం బాబురావు, ఫిరోజ్, అంబేద్కర్, కిరణ్, శ్రీనివాస్, మహేష్, వేణు గోపాల్, ప్రవీణ, రాజయ్య, లావణ్య, జమున, కుమార్ పాడియా, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయ లోపంతో వాయిదా పడ్డ మున్సిపల్ సమావేశం

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పాలకమండలి సమావేశం సభ్యులు, ఛైర్‌పర్సన్ మధ్య సమన్వయ లోపంతో తొలి పాలకమండలి సమావేశం వాయిదా పడినట్లు తెలిసింది. 7గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరి అవిశ్వాసం ద్వార గత మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ను తొలగించి కాంగ్రెస్ పార్టీకి చెందిన పెండ్రు రమసురేష్‌రెడ్డిని మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా గెలిపించిన అనంతరం అధికారికంగా మున్సిపల్ పాలకమండలి సమావేశం తొలిసారిగా నిర్వహించగా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన 7గురు కౌన్సిలర్లు సమావేశానికి రాకపోవటంతో సమావేశం వాయిదా పడింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్ల మధ్య సమన్వయం లోపించటం మూలంగానే సమావేశం వాయిదా పడిందని ప్రచారం సాగుతుంది. ఇదిలా ఉండగా మున్సిపల్ సమావేశానికి ఒక కౌన్సిలర్ ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చేరటంతో మరో కౌన్సిలర్ తన వ్యక్తి గత కారణాలతో సమావేశానికి రాలేకపోతున్నాని ముందే తమకు సమాచారం ఇచ్చారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి తెలిపారు. సమావేశం వాయిదా పడటానికి కౌన్సిలర్లకు తమకు మధ్య ఏలాంటి సమన్వయం లోపం లేదని అందరం కలిసి మున్సిపల్ అభివృద్ధికి కృషిచేస్తున్నామని, త్వరలో మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో పాలకమండలి సమావేశం నిర్వహించనున్నట్లు ఛైర్‌పర్సన్ తెలిపారు.

## అత్యధిక సార్లు రక్తదానం చేసి వ్యక్తిగా అవార్డును అందుకున్న క్రాంతి

### - రాజ్‌భవన్‌లో అవారు బహుకరణ

మంథని - ప్రభాతవార్త



ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటీద్వార జరిగిన అవార్డుల కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా మంథని పట్టణానికి చెందిన పోతరవేని క్రాంతికుమార్ అత్యధిక సార్లు రక్తదానం చేసిన వ్యక్తిగా గురి ్తంచిన సోసైటీ హయ్యేస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు అందించారు. మంథని మున్సిపల్ పరిధిలోని బోం ఖనిపేట గ్రామానికి చెందిన పోతరవేని క్రాంతికుమార్ 48సార్తు రక్తదానం చేశాడు. అదేవిధంగా ప్రపంచ రక్షదాన దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిభిరంలో క్రాంతికుమార్ రక్తదానం చేసి 49వ సారి రక్తదానం చేసి హయ్యేస్ట్ బ్లడ్ డోనర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ తనకు హయ్యేస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు రావటానికి ప్రోత్సహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ పెద్దపల్లి జిలా ్ల ఛైర్మన్ కావటి రాజగోపాల్, వైస్ ఛైర్మన్ తూము రవిందర్, ఎంసి సభ్యుడు మేడగోని వెంకటేశ్‌గౌడ్‌లకు ఆయన కృతజ్ఞ ్తలు తెలిపారు. అదేవిధంగా క్రాంతికుమార్ రాజ్‌భవన్‌లో గవర్నర్ చేతుల మీదుగా హయ్యేస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు తీసుకోవటం పట్ల మంథనికి ప్రాంతానికి చెందిన పలువురు అభినందించారు.

## ఈనెల 25న మంథనిలో మీడియా ఆదరణీయత

### - కొండేల మారుతి

మంథని - ప్రభాతవార్త




ఈనెల 25న మంథని పట్టణంలోని విద్యార్థియువత కార్యాలయంలో నిర్వహించే మీడియా ఆదరణీయత కార్యక్రమాన్ని అందరు విజయవంతం చేయాలని మంథని విద్యార్థియువత అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు. శుక్రవారం విద్యార్థి యువత కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మీడియా ఆదరణీయత పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి ప్రస్తుత, పూర్వ పాత్రికేయులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించటం జరుగుతందని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రజోపయోగ వార్తా కథనాలు గతంలో ప్రచురించినవి తమకు అందజేయాలని ఆయన కోరారు. వాటిని ఫ్లెక్సీ ప్రింటింగ్ ద్వార ప్రదర్శించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రాధాన్యత క్రమంలో జర్నలిస్టులకు ప్రశంసా పత్రాలను అందించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుడు మారుతీరావు, తాటి బుచ్చయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరాలతో అప్రమత్తంగా ఉండాలి

### - మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున స్వామి

మంథని - ప్రభాతవార్త

వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వ ఖన్సిపల్ ప్రాంత ప్రజలు సీజ నల్ జ్వరాలు అదేవిధంగా డెంగ్యూ, మలేరియా జర్వల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని మంథని మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ప్రజలకు విజప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లోని ప్రజలను సీజనల్ జ్వరాల పైన డెంగ్యూ, మల్లేరియ, టైపాడ్ లాంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తుగా జాగ్రత్తలు వివరిస్తున్నారు. సహకరించాలని ఆయన కోరారు. ఈమేరకు శుక్రవారం మున్సిపల్ పరిధిలోని మైకుల ద్వార ప్రజలను

# ప్రమాదకరంగా మూలమలుపు

## ప్రాణాలు పోతున్నా పట్టింపులేదు

*గూడూరు, జూన్ 15, ప్రభాతవార్త*

గూడూరు నడిబొడ్డున ఉన్న బస్టాండ్ సెంటర్‌లోని మూలమలుపు ప్రమాదకరంగా మారింది. జాతీయ రహదారి నిర్మాణం తర్వాత నాలుగేళ్లుగా ఈ ములమలుపు మీద ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది. అర్థాంతరంగా నిలిచిపోయిన పనులపై అటు ఎన్‌హెచ్ అధికారులు, ఇటు సంబంధిత కాంట్రాక్టర్లు ధృష్టి సారించని స్థితిలో మూలమలుపు సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఎదైనా ప్రమాదం జరిగినపుడు స్థానిక అధికారులు తాత్కాలిక చర్యలు చేపడుతున్నప్పటికీ అది





కొద్ది రోజుల వరకే పరిమితమవుతున్నది. జాతీయ రహదారి నిర్మాణం తర్వాత మూలమలుపు రోడ్డు కొంత ఎత్తు పెరగడంతో గూడూరు ఊరిలోకి వెళ్లే రహదారి (నెక్కొండ, కేసముద్రం ప్రధాన రహదారి) పూర్తిగా డౌన్ అయింది. జాతీయ రహదారిని-ఊర్లోకి వెళ్లే రోడ్డును కలుపుతూ పక్కా నిర్మాణం చేయకపోవడంతో ఎత్తుఒంపులను తాత్కాలికంగా మొరంతో సరి చేస్తూ రోజులు గడపుతున్న పరిస్థితి ఉంది. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బస్టాండ్ సెంటరలో తొలుత సర్కిల్ నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు చెప్పినప్పటికీ ఆ దిశగా ఎలాంటి పనులు ప్రారంభం కాలేదు. సర్కిల్ మాట దేవుడెరుగు...కనీసం ప్రమాదకరంగా ఉన్న మూలమలుపును సరి చేసే దిశగా కూడా ఇప్పటి వరకు చర్యలు చెపట్టని దైన్యస్థితి ఉంది. మూలమలుపుపై రోడ్డు ఒకపక్క డౌన్‌గా ఉండడంతో మహబూబాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలు ఎప్పుడు ఏ ప్రమాదాన్ని తెచ్చిపెడతాయో తెలియని పరిస్థితిఉంది. ఊళ్లోనుండి వచ్చే లోడ్ వాహనాలు బస్టాండ్ సెంటర్‌లో ఎత్తుగా ఉండే రోడ్డును ఎక్కించే సమయంలో ఆ ప్రాంతవాసులకు భయం తప్పడంలేదు. కొన్ని సందర్భాల్లో లోడ్ వాహనాలు వెనుకకు దూసుకువచ్చిన సంఘటనలు ఉన్నాయి. ఇక జాతీయ రహదారి మూలమలుపు మీద గడచిన రెండేళ్ల కాలంలో మహబూబాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలు కొన్ని బోల్తా కొట్టిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. తాజాగా ఈనెల 14న జమాయిల్ కర్రల లోడ్‌తో మహబూబాబాద్ వైపు నుండి వస్తూ బస్టాండ్ సెంటర్‌లో అదుపుతప్పి ఫల్టీ కొట్టగా జమాయిల్ కర్రల కింద పడి ఇద్దరు ప్రాణాలో కోల్పోయిన విశాద సంఘటన జరిగింది. గతంలో జరిగిన ఇలాంటి ప్రమాదాల్లో రోడ్డుపై ఉన్న జనాలు, దుకాణాల వారు తృటిలో ప్రాణాపాయ పరిస్థితుల నుండి తప్పించుకున్నారు. ఇలా వరస సంఘటనలు చోటు చేసఉకుంటున్నా ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద ప్రమాదాల నివారణకు అవసరమైన శాశ్వత చర్యలు చేపట్టడంలేదు. ఆరుమాసాల క్రితం జరిగిన ఓ సంఘటన తర్వాత మూలమలుపు వద్ద వాహనాల వేగాన్ని అదుపు చేసేందుకు, మూలమలుపు గుర్తింపు కొరకు తాత్కాలికంగా ఖాళీ డ్రమ్ములతో ఏర్పాటు చేసిన బారికేడ్లను రోడ్డుపై ఉంచారు. కొంతకాలం తర్వాత క్రమంగా వాటిని అక్కడి నుండి తొలిగించారు. జాతీయ రహదారి నిర్మాణం తర్వాత పట్టణ పరిధి వరకు ఉన్న రహదారి చివరల నుండి ఇరువైపుల ఉన్న సైడ్‌డ్రెయిన్స్‌ను కలుపుతూ సిసి వేసి రోడ్డును సమానం చేయాల్సి ఉండగా ఆ పనులను ఇప్పటి వరకు చేయకుండా అలాగే వదిలేసారు. సంబంధిత కాంట్రాక్టర్లు పనులు చేయకుండా చేతులెత్తేసినా కనీసం ఎన్‌హెచ్ అధికారులైనా ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు పొంచి ఉన్న చోటప్రత్యేక ధృష్టి సారించాల్సిన అవసరం లేదా అని పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు. బస్టాండ్ సెంటర్‌లో ఎప్పుడు జనం రద్దీతో ఉండే ప్రాంతంలో ఉన్న మూలమలుపు ప్రమాదకరంగా తయారైందని తెలిసి కూడా అధికారులు మౌనంగా ఉండడం దేనికి సంకేతమని దుయ్యబడుతున్నారు. ఇప్పటికైనా భవిశ్యత్తులో ఈ మూలమలుపు వద్ద వాహనాల ద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వాటి నివారణ కొరకు అవసరమైన రీతిలో రోడ్డును తీర్చి దిద్దాలని, అధికారులు దీనిని తక్షణ కర్తవ్యంగా భావించి ఆ దిశగా చర్యలు చేపట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు. అదేవిధంగా మానుకోట ఎమ్మెల్యే, ఎంపి కూడా ఇక్కడి ఈ పరిస్థితిపై ధృష్టి సారించి అధికారులు చర్యలు చేపట్టే విధంగా ఆదేశించాలని కోరుతున్నారు.

## సమయపాలన పాటించి ప్రజలకు సేవలందించాలి

*గంగారం, జూన్ 15, ప్రభాతవార్త*



మండలంలోని వివిధ శాఖల అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అంకితభావంతో ప్రజలకు తమ సేవలందించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ కోరారు. గంగారం మండలంలో శనివారం ఆయన పర్యటించి ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాలలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. సిబ్బంది నిర్వహిస్తున్న విధులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు అంకితభావంతో తమ సేవలందించాలని, రోగులకు మెరుగైన వైద్యం అందిస్తూ వారిలో ధైర్యం నింపాలని కోరారు. తహసిల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ కార్యాలయ రికార్డులను పరిశీలించారు. పనుల కోసం వచ్చే అర్జీదారులకు మెరుగైన సేవలందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న భూసమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

## పోటీ పరీక్షలకు ఆన్‌లైన్ ద్వారా మార్గదర్శనం

*గూడూరు, జూన్ 15, ప్రభాతవార్త*



ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు ఇంజనీరింగ్ విభాగంలో దేశంలోని ప్రసిద్ధి గాంచిన ఐఐటి, ఎన్‌ఐటి, ట్రిపుల్‌ఐటి కోర్సులలో అడ్మిషన్లు పొందేందుకు అవసరమైన మూర్గ దర్శనాన్ని ఉచితంగా అంది ంచేం దుకు తమ సంస్థ సిద్దంగా ఉందని నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మండలంలోని దామరవంచ గురుకులం పూర్వ విద్యార్థి, టెలికాం సీనియర్ రిసెర్చ్ ఇంజనీయర్ ముడావత్ మోహన్ తెలిపారు. మెంటర్షిప్ సెషన్స్ రిజిస్ట్రేషన్స్ కొరకు తమ ఎఫౌండేషన్ వాట్సాప్ నంబర్ 7892782387 ద్వారా సంప్రదించాలన్నారు. పోటీ పరీక్షలకు వారిని సిద్ధం చేసేందుకు తమ సంస్థకు చెందిన ప్రతిభావంతులైన పూర్వ విద్యార్థులు ఉచిత ఆన్‌లైన్ క్లాసుల ద్వారా అవసరమైన మార్గదర్శనం చేస్తారని తెలిపారు. తమ సంస్థ సేవలను గ్రామాలలోని ఎపేద విద్యార్థులు ఉపయోగించుకునేలా సంబంధిత పాఠశాలల హెచ్‌ఎలు, టీచర్లు, విద్యాశాఖ అధికారులు సహకరించాలని, ఎక్కువ మంది పేద విద్యార్థులు ఈ సేవలను ఉపయోగించుకునే విధంగా చూడాలని మోహనతో పాటు ఆ సంస్థ ప్రతినిధులు నరేష్, పవన్, కళ్యాణ్, జయకృష్ణ కోరుతున్నారు.




## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

*గంగారం, జూన్ 15, ప్రభాతవార్త*



దుకాణదారులు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని, పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయాధికారి కె అభిమన్యుడు అన్నారు. గంగారం మండలంలోని ఎరువులు, పురుగుమందులు, విత్తనాల విక్రయ దుకాణాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా విత్తనాల విక్రయాలకు సంబందించి పాటించాల్సిన నియమనిబంధనల గురించి దుకాణదారులకు వివరించారు. విత్తనాలు ఖరీదు చేసిన ప్రతి రైతుకకు తప్పనిసరిగా దుకాణదారులు రశీదులు ఇవ్వాలన్నారు. దుకాణదారులు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తన కంపెనీలకు చెందిన విత్తనాలనే విక్రయించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎడిఎ లక్ష్మీనారాయణ, వ్యవసాయాధికారి జె ఉదయ్‌లు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

## నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు

### -సీఐ మచ్చ శివకుమార్

*వరంగల్ ప్రభాతవార్త:*



రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వం నిషేధించిన పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వరంగలన ఇంతేజర్గం పోలీస్ స్టేషన్ సిఐ మచ్చ శివకుమార్ హెచ్చరించారు. పై అధికారుల ఆదేశాల ప్రకారం శనివారం వరంగల్ రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, కాశిబుగ్గ ఏరియాలలో ఉన్న అన్ని పాన్ షాపులలో, కిరాణా షాపులలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం సిఐ శివకుమార్ మాట్లాడుతూ.. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాన్, కిరాణా షాపు యాజమానులను హెచ్చరించారు.

## నేడు వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో 144 సెక్షన్

*వరంగల్ ప్రభాతవార్త:*

సివిల్ ప్రిలిమ్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు గాను వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో 144 సెక్షన్‌ను జిల్లా వ్యాప్తంగా ఆదివారం అమలు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఇంచార్జ్ సిపి అభిషేక్ మొహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను అనుసరించి ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం నేరం. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారి చట్టపరమైనా చర్యలు తీసుకోబడుతాయని ఇంచార్జ్ సీపీ తెలిపారు.

# డబ్బులు మొత్తం చెల్లించాకే మా భూమిని ఇస్తాం

**డబ్బుల కోసం అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోవడం లేదు**

**ఎక్కడికైనా వెళ్ళి చెప్పుకోండి అని రైతులపై ఓసిత్రీ మేనేజర్ ఆగ్రహం**

**పనులను అడ్డుకున్న నగరంపల్లి గ్రామస్తులు**



*గణపురం, జూన్ 15, ప్రభాతవార్త*

మండలంలోని ధర్మారావుపేట గ్రామ శివారులోని నగరంపల్లి గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ భూములకు సింగరేణి యాజమాన్యం మొత్తం డబ్బులు చెల్లించాకే తమ భూములను తీసుకోవాలని పనులను అడ్డుకున్నారు. శనివారం సింగరేణి అధికారులు రైతుల భూములలో సర్వే నిర్వహించి భూములను చదును చేస్తున్న క్రమంలో డబ్బులు పడని భూములకు సంబంధించిన రైతులు పనులను అడ్డుకున్నారు. నగరంపల్లి గ్రామానికి చెందిన సుమారు పదిమంది రైతులకు మూడు ఎకరాల భూమికి డబ్బులు చెల్లించలేదని ఇట్టి విషయంపై ఆర్డీవో కార్యాలయానికి, సింగరేణి జీఎం కార్యాలయానికి రెండు సంవత్సరాల నుండి తిరిగిన అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి అధికారులు తమ భూములను మొత్తం డబ్బులు చెల్లించాకే భూములను చదివి చేసుకోవాలని పనులను అడ్డుకోగా ఓసిత్రి మేనేజర్ శ్రీనివాస్ రైతులపై ఆగ్రహం వ్యక్తం చేశారని రైతులు తెలిపారు. భూములకు సంబంధించిన డబ్బులు సింగరేణి యాజమాన్యం ఆర్డీఓ కు అందజేశామని మీరు మా పనులను అడ్డుకోవద్దని..ఎక్కడికి వెళ్తారో వెళ్లి చెప్పుకోండి. పనులకు అడ్డు వస్తే కేసులు పెడతామని రైతులపై ఆగ్రహం వ్యక్తం దురుసుగా మాట్లాడాలని రైతులు తెలిపారు. అయినప్పటికి రైతులు భయపడకుండా అధికారులతో మా భూములకు సంబంధించిన డబ్బులు అకౌంట్లో జమయాకే మాభూములు ఇస్తామని మొండికేయడంతో అధికారులు వెళ్ళిపోయినట్లు తెలిపారు. ఇప్పటికైనా రైతులకు సంబంధించిన మిగిలిన భూమి డబ్బులు చెల్లించి రైతుల భూములు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.




## ఘనంగా చెన్నూరి మధుకర్ జన్మదిన వేడుకలు

*గణపురం, జూన్ 15, ప్రభాతవార్త*



మండలంలోనిద చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో ఆర్టిజన్ కార్మికుడిగా పనిచేస్తున్న తెలంగాణ ఎలక్ట్రిసిటి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ రిజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి మధూకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తోటి ఆర్టిజన్ కార్మికులు, ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో కేక్ కట్ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు ఏడిఈ కాటం రవి, డిఈ శ్రీధర్, కందికొప్పుల రాజ్‌కుమార్, భాస్కర్, ఎఈ కందికొప్పుల అనిల్ కుమార్, ఎలకంటి రఘోతం రెడ్డి, శ్రీధర్, విక్రమ్ తోటి ఉద్యోగులు మోరెకుమార్, చిలువేరు మల్లయ్య, కోడెపాక రత్నాకర్, ఇనుగాల కుమార్, బొమ్మకంటి రాజేందర్ నారదాసు కృష్ణ, పొన్నాల తిరుపతి మోరే సంపత్ అల్లూరి సంపత్, జక్కు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికపైన అత్యాచారం హత్య చేసిన నిందితున్ని బహిరంగంగా శిక్షించాలి

**-బాలిక కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలి**

**-ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్**

*కాటారం, జూన్ 15, ప్రభాతవార్త*



పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లులలో తక్కువ వేతనాలకు ఇతర రాష్ట్రాల్లో ఉండే కార్మికులకు తీసుకొచ్చి ఇలాంటి నిబంధనలు పాటించకుండా పరిచయం చేసుకుంటున్నా యాజమాన్యాలు అక్కడ ఏం జరిగినా పట్టించుకోని అధికారులు ప్రతి సంవత్సరం ఏదో ఒక ఘటన జరుగుతూనే ఉంది అయినా కఠినమైన చర్యలు తీసుకోవడం లేదని ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ అన్నారు. గత సంవత్సరం ఇటిక బట్టిలలో బాలిక పైన ఇదే రకమైన దుశ్చర్య జరిగింది అయినా అధికారులు పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలు తీసుకోకపోవడంతో నేరస్తులకు భయం లేకుండా పోతుంది ఇతర రాష్ట్రం నుండి కార్మికులను తీసుకువచ్చినప్పుడు వారికి సంబంధించిన వివరాలు సంబంధించిన అధికారుల వద్ద పోలీస్ సిబ్బంది వద్ద లేకపోవడం కూడా ఇలాంటి ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి యాజమాన్యాల పైన నిందితులపైన వెంటనే కేసు పెట్టి ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. సుల్తాన్‌బాద్ మండల కాట్నపల్లి బాలికను అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితుణ్ణి ఫోక్స్ చట్టం ప్రకారం శిక్షించి వారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని రైసు మిల్లు యాజమాన్యాల పైనా కూడా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వెల్కమ్ టు ఇండియా

**-శ్రీనుబాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు**

*కాళేశ్వరం, జూన్ 15, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండల కాళేశ్వరం కాంగ్రెస్ నాయకులు శనివారం మంథనిలో విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబును డిసిసి ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, మాజీ ఎంపీపీ బందేల సత్తెమ్మ, ప్రచార కమిటీ అధ్యక్షులు షేక్ షకీల్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు షక్ బాబా, సీనియర్ నాయకులు మాచర్ల సారయ్య, గంట రామ్ నారాయణ గౌడ్, కంకణాల బాపు, షేక్ హైదర్, లేతకరి రాజయ్య, యువజన నాయకులు కొండ్ర రాజశేఖర్ గౌడ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

ఈ నెల 20వ తేది నుండి 27వ తేది వరకు నిర్వహించనున్న మొదటి దశ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని వైద్యాధికారులను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో నులి పురుగుల నివారణ దినోత్సవాలు నిర్వహణ సందర్భంగా వైద్య, విద్యా, డిఆర్డీఏ, పంచాయితీ రాజ్, మున్సిపల్, అంగన్వాడీ, సంక్షేమ శాఖల అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 0–19 సంవత్సరాల వయసున్న వారిలో నులిపురుగుల వల్ల రక్తహీనత ఏర్పడుతుందని నివారణకు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 67050 మందికి అల్బెండజోల్ మాత్ర వేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ మాత్రలు వేసుకోవడం ద్వారా నులి పురుగులను నివారించడం జరుగుతుందని తద్వారా తిన్న ఆహారం సక్రమంగా జీర్ణం అవుతుందని అన్నారు. 2 సంవత్సరాలు లోపున్న వారికి సగం మాత్ర, 2 నుండి 19 సంవత్సరాలున్న వారికి మొత్తం మాత్ర వేయనున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం భోజనం చేసిన 30 నిమిషాలు తరువాత మాత్ర నిమిలి మింగాలని అన్నారు. అంగన్వాడి, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే మాత్రలు నమిలి మింగించాలని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడి కేంద్రాలలో 1 నుండి 19 సంవత్సరాలలోపు వయసున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా మాత్రలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులక మాత్రలు వేయు విధంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. తల్లితండ్రులు తప్పక పిల్లలకు ఈ అల్బెండజోల్ మాత్రలు వేయించాలని అన్నారు. ఇంటికి ఇవ్వోదని సూచించారు. నులిపురుగుల నివారణ పట్ల విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు ఒక్కరోజు ముందూనే అనగా 19వ తేదిన సమావారం ప్రజలకు తెలిసేలా గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలని అన్నారు. మున్సిపాలిటి పరిధిలోని అన్ని కాలనీలలో మైక్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. జిల్లాలో అవసరానికి సరిపడా అల్బెండజోల్ మాత్రలు అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు ఏఎంఎన్, ఆశాలు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి మధుసూదన్, డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కొమురయ్య, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజు దేవిడ్, డిసి హెచ్ ఎస్ డాక్టర్ తిరుపతి, జిజిహెచ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మొదలగువారు పాల్గొన్నారు.

## ఆత్మీయంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ

*గణపురం, జూన్ 15, ప్రభాతవార్త*



మండలంలోని చెల్పూర్‌లోని విజ్ఞానజ్యోతి విద్యాలయంలో 1998, 1999 సంవత్సరాల్లో పదోతరగతి కలిసి చదువుకున్న రెండు బ్యాచ్ ల విద్యార్థుల సమ్మేళనం శనివారం ఎంతో ఆత్మీయంగా జరిగింది. 25 ఏళ్ళ తర్వాత కలవడంతో ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గురువులు నర్సింగరావు, దేవేందర్ రావు, మల్లయ్య, బొజ్జ సురేందర్, సురేందర్, చక్రధర్, సుధాకర్, సూర్యనారాయణ, లక్ష్మారెడ్డి, యాదగిరి గణపురం మండల కేంద్రంలో ప్రొబెల్ పాఠశాల కరస్పాండెంట్ లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలు అందజేశారు. గురువులు విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు నాడు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన నర్సింగరావు పాఠశాల ఆవిర్భావానికి పడిన కష్టాలు వివరించారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్య బోధించామని తెలిపారు. మనశ్శాంతిగా ఉండాలని తన ప్రసంగంలో సూచనలు చేశారు. యాదగిరి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. తాను గణపురం మండల కేంద్రంలో ప్రొబెల్ పాఠశాల ఏర్పాటుకు సహకారం అయ్యిందని తెలిపారు. చక్రధర్ మాట్లాడుతూ పాఠశాల తన వంటి ఉపాధ్యాయులకు కూడా పాఠశాల అని చెప్పారు. నాడు పాఠశాల యాజమాన్యం తమకు ఎంతో సహకరించిందని తెలిపారు.

## తాగునీటికి ఇబ్బందులు

**-పందిపంపుల గ్రామంలో మహిళల నిరసన**

*భూపాలపల్లి రూరల్, జూన్ 15, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలంలోని నందిగామ శివారు గ్రామం పంది పంపులలో వారం రోజులుగా నీరు లేకపోవడంతో గ్రామస్తులు రోడ్డుపై శనివారం ఉదయం 9 గంటలకు ధర్నాకు దిగారు. సుమారు 40 కుటుంబాలు వారం రోజుల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు కిలోమీటర్ల దూరంలోని కాంపల్లి ఊరు నుంచి నీరు తెచ్చుకుంటున్నామన్నారు. తమకు వెంటనే మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రైవేటు స్కూల్లో ఫీజులను నియంత్రించాలి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదాల్ల శరత్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



ప్రైవేటు స్కూల్లో ఫీజులను నియంత్రించి ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి(ఎంఇవో) విజయ్‌కుమార్‌కి అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా ల్యాదాల్ల శరత్ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కొన్ని పాఠశాలలకు స్కూలు కాంపౌండ్ లేని పరిస్థితులు ఉన్నాయని అలాంటి పాఠశాలను గుర్తించి స్కూల్ కాంపౌండ్ వాల్ వెంటనే మంజూరి చేసి పనులు ప్రారంభించాలని దాంతో పాటు మండల కేంద్రంలోని అనుమతి లేని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలని, ప్రైవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాల దందాను గుర్తించి వాటిని సీజ్ చేయడంతో పాటు పటిష్టమైన ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మౌటం శివకుమార్, సంతోష్, మేకల అభిరామ్, ప్రభాస్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నీట్ అవకతవకలపై కేంద్రం బాధ్యత వహించాలి

**-ఎంసిపిఐ(యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదెగోని రవి**

ప్రభాతవార్త- బాలసముద్రం:




కేంద్రంలోని ఎన్‌డిఏ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు గత ప్రభుత్వాల వైఫల్యాలను గుర్తించి గుణపాఠం నేర్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని ఎంసిపి(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి హెచ్చరించారు. శనివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) రాష్ట్ర కమిటీ సమావేశం నర్ర ప్రతాప్ అధ్యక్షతన వరంగల్‌లోని ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రధాన ఎన్నికల కోలాహలం ముగిసిందని హామీల అమలే తరువాయిగా మిగిలిందని ప్రజలు ఎంతో ఆశగా ఆత్రుతగా ఇచ్చిన వాగ్ధానాల అమలు కోసం ఎదురుచూస్తున్నారని ప్రజలు ఆశలు ఆడియాశలు కాకుండా కేంద్రంలోని మోడి రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని అన్నారు. ఇంటర్ పూర్తయిన విద్యార్థులు వ్యయ ప్రయాసలకు కోర్చి ఎన్నో ఆశలతో నీట్ పరీక్షలు రాసి వైద్య వృత్తిని ఎంచుకోవాలని ఎదురుచూస్తున్న సందర్భంలో పరీక్ష పేపర్లు లీకులు చేసి భారీ కుంభకోణానికి పాల్పడడం అత్యంత ఆందోళనకరమన్నారు. ఇందుకు పూర్తి బాధ్యత కేంద్రమే వహించాలన్నారు. తక్షణమే జరిగిన అవకతవకలపై విచారణ వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం సుధాకర్, వస్కుల మట్టయ్య, కుంభం సుకన్య, గోనె కుమారస్వామి, ఎన్‌రెడ్డి హంసారెడ్డి, రాష్ట్ర నాయకులు మైదంశెట్టి రమేష్, వస్కుల సైతమ్మ, గుండెబోయిన చంద్రయ్య, కంచ వెంకన్న, కర్రోల శ్రీనివాస్, మేక మోహన్‌రావు, తుడుం అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్ మీట్- 2024లో భాగంగా ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో 3వ రోజు క్రికెట్ పోటీలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసరావు ప్రారంభించారు. సాక్షి టీం వర్సెస్ యంగ్ ఎలక్ట్రానిక్ టీం క్రికెట్ టీంలను ఆయనకు పరిచయం చేసిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, జర్నలిస్టు యూనియన్ నాయకులు బిఆర్ లెనిన్, గడ్డం కేశవమూర్తి, హాజరయ్యారు.

## ఆల్ స్టార్ గేమింగ్ సిటీని ప్రారంభించిన వరంగల్ ఎంపి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

వరంగల్ జూన్ పాకలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ స్టార్ గేమింగ్ సిటీని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ సరికొత్త క్రీడా వినోదాన్ని పంచేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన గేమింగ్ సిటీ పిల్లలకు, యువతకు ఒత్తిడిని దూరం చేయడంతో పాటు ఎంతో వినోదాన్ని అందిస్తుందని అన్నారు. శరీరానికి మెదడుకు పదునుపెట్టేలా ఇక్కడ క్రీడా ప్రాంగణాన్ని తీర్చిదిద్దారని తెలియజేశారు. కుటుంబంతో కలిసి వచ్చి ఇక్కడ ఆనందంగా సహాయం గడపవచ్చన్నారు. ఇక్కడ ఆటలు ప్రతి ఒక్కరిని ఖచ్చితంగా కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తాయని ఎంపి డా.కడియం కావ్య అన్నారు. ఈ సందర్భంగా ఆల్ స్టార్ గేమింగ్ సిటిని ఏర్పాటు చేసిన సమీరుద్దీన్, కురుషిని ఎంపి డా.కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అభినందించారు.

## వీరభద్రుని భూములపై ఫిర్యాదు చేస్తా: చాడ

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



వీరభద్రుని భూములపై సర్వే చేయాలని ఫిర్యాదు చేస్తా అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆధ్వరనంయలో మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జాతీయ కార్యవరగన సభ్యులు చాడ వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ దేవస్థాన అన్యక్రాంతమైన భూముల గురించి దేవస్థానం యొక్క భూములు, వాటి హద్దుల గురించి దేవస్థానం భూ రికార్డులను కొత్తకొండ దేవస్థానం అధికారులతో తెలుసుకొని కొత్తకొండ దేవాలయ భూములను సర్వే చేయించడం గురించి దేవాదాయ శాఖ కమీషనర్ దేవాదాయ మంత్రితో పాటు దేవాలయ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని చాడ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు, కార్యవర్గ సభ్యులు విజయ సారథి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్, కొట్టేపాక రవి, ఆదరి రమేష్, రావుల తిరుపతి, చాడ బాలరాజు, కుమారస్వామి తదితర సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్షిప్‌కు విద్యార్థులు ఎంపిక

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మెరిట్ స్కాలర్షిప్‌కు గట్ల నర్సింగాపూర్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మెరిట్ స్కాలర్షిప్‌కు ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని, ప్రతి సంవత్సరం రూ.12వేలు చొప్పున ఐదు సంవత్సరాలు రూ.60వేలు ప్రోత్సాకర్స్ స్కాలర్షిప్ విద్యార్థులకు పొందుతారని అన్నారు. గత ఆరు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం గట్ల నర్సింగాపూర్ విద్యార్థులు మెరిట్స్ స్కాలర్షిప్‌లకు ఎంపికైన విద్యార్థులను కావేరి సీడ్స్ అధినేత భాస్కరరావు ఎంపీపీ జక్కుల అనిత రమేష్ అభినందించారని తెలిపారు.




## కనిపించని ట్రాఫిక్ రూల్స్

**-వ్యాపారుల ఇష్టారాజ్యం**

**-వాహనదారులకు తప్పని తిప్పలు**

**-అంబులెన్స్‌లకు సైతం తప్పని ట్రాఫిక్ జామ్**

**-ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు**

పరకాల- ప్రభాతవార్త:



పరకాల మున్సి పాలిటీలోని పరకాల-హుజురాబాద్ రోడ్డు బస్టాండ్ నుంచి పోలీస్టేషన్ వరకు రహదారి ఇరుకుగా ఉండడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నది. జయథియేటర్ వెళ్లే మార్గం చిన్నదిగా ఉంది. వంట నూనెలు కిరాణా దుకాణాలు, ఆసుపత్రులు ఈ రోడ్డులోనే ఉన్నాయి. ఆయా దుకాణాలు వ్యాపార సముదాయాల వద్ద వాహనాల నిలుపుదలకు ప్రత్యేకంగా స్థలాలు లేవు. దీంతో వివిధ పనుల నిమిత్తం ఇక్కడకు వచ్చి వారు తమ వాహనాలను రోడ్డు మీదనే పార్కింగ్ చేస్తున్నారు. ఇరువైపులా వాహనాలు నిలుపుదల కారణంగా రోడ్డు మరింత తగ్గిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఆర్టీసి బస్సులు లారీలు, వ్యాన్‌లు మలుపు తిరిగేటప్పుడు బస్టాండ్ సెంటర్ వద్ద ట్రాఫిక్ నిలిచిపోతున్నది. భారీ వాహనాల రాకపోకలకు ఈ రోడ్డు అనుకూలం కాపోయినప్పటికి హోల్‌సేల్ దుకాణాలు ఉండడంతో రాక తప్పడం లేదు. మరోవైపు హోల్‌సేల్ దుకాణాల వద్ద తోపుడు బండ్లు, బోర్డులు రోడ్డు మీదనే ఉంచుతుండడంతో వాహనాలు రాకపోకలకు అడ్డంకులుగా మారియి. మెయిన్ రోడ్డులో పక్క పక్కనే మధ్యం దుకాణాం ఉంది. మందుబాబులు తమ ద్విచక్ర వాహనాలను రోడ్డు మీదనే పార్కింగ్ చేసి మధ్యం కొనుగోలు చేయడానికి వెళుతుంటారు. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నది.

**-అంబులెన్స్‌లకు ఇబ్బంది....**

పరకాల బస్టాండ్- జయాథియేటర్ రోడ్డులో ప్రభుత్వ ఆసుపత్రి ఉండడంతో అంబులెన్స్‌ల రాకపోకులు ఎక్కువగా ఉంటాయి. అంబులెన్స్‌లో రోగిని తీసుకువస్తున్నప్పటికి ట్రాఫిక్ జామ్ అయితే వెంట వచ్చే సహాయకుల ఆందోళన వర్ణనాతీతం. హారన్ కొట్టినా, సైరన్ మోగుతున్నా... అంబులెన్స్‌కు దారి ఇచ్చే పరిస్థితి లేకపోయింది. కళాశాలలు, పాఠశాలలకు వాహనాల్లో వెళ్లే విద్యార్థులు కూడా ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బంది పడుతున్నారు. పట్టణంలో బస్టాండ్ సెంటర్‌లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందని అందువల్ల పోలీసులు బస్టాండ్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**దుకాణదారులపై వీధి వ్యాపారుల రుబాబు....**

నాయకుల అండదండలతో వ్యాపారులు బస్టాండ్ చౌరస్తా వద్ద రోడ్డుపైనే బండ్లు పెట్టుకుంటున్నారు. వీరికి ఎలాంటి అనుమతులు లేవు. అడ్వాన్సులు కట్టాల్సిన పని లేదు. అద్దే కట్టాల్సిన అవసరం అసలే లేదు. ఇదేమని అడిగితే మా ఇష్టం.. అన్నట్టు వ్యాపారులు దురుసుగా ప్రవర్తిస్తారు. రోడ్డంతా తమదే అన్నట్లు బెదిరిస్తారు. రోజువారీ రూ.వేల వ్యాపారం చేస్తున్నారు. ప్రధాన చౌరస్తాలో షటర్ అడ్వాన్స్ లక్షల రూపాయలు ఉంది. నెల నెలా అద్దె రూ. వేలల్లో ఉంటుంది. షట్టర్ల వ్యాపారులు పన్నులు కడుతున్నారు. బండ్లపై వ్యాపారం చేసే దుకాణాలు అడ్డుగా బండ్లు పెట్టి పెత్తనం చెల్లాయిస్తున్నారని దుకాణాదారులు వాపోతున్నారు. పర్వదినాలు, పండుగల సమయంలో ఇక ప్రధాన రోడ్డు కిక్కిరిస్తోంది. రోడ్డు మొత్తం మాదే అన్నట్లు వ్యాపారులు ప్రవర్తిస్తున్నారు. దీంతో రోడ్డు మొత్తం ట్రాఫిక్‌తో స్థంభిస్తుంది. పండుగల సమయంలోనే కాదు... సాధారణ సమయాల్లోనూ వీధి వ్యాపారులతో జయా థియేటర్ రోడ్డులో వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ఓటు బ్యాంక్ రాజకీయ నాయకులు అండదండలు వ్యాపారులకు ఉన్నందునే పరకాల పట్టణం అభివృద్ధికి నోచుకోవడం లేదని, వీధి వ్యాపారులిచ్చే మామూళ్లకు అలవాటు పడి అధికారులు, ప్రజాప్రతినిదులు చర్యలకు వెనుకంజ వేస్తున్నారని పట్టణవాసులు అటున్నారు. వాహనదారులు, బాటసారుల ఇబ్బందులను పట్టించుకోని ప్రధాన రోడ్లపై తోపుడు బండ్ల వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలనపై శిక్షణ

చొప్పదండి ప్రభాతవార్త:

మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోని జరిగిన జాతీయ నులి పురుగుల నిర్మూలనపై శిక్షణ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎంపిపి చిలుక రవీందర్ హాజరై వారు మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి తొమ్మిది సంవత్సరాల లోపు ఉన్న అంగన్‌వాడి సెంటర్‌లో మన పాఠశాలలో ఉన్న పిల్లలకు ఈనెల 20, 27న నులి పురుగు నిర్మూలన కోసం అల్బెండాజోల్ టాబ్లెట్ వేయించాలని అన్నారు. నులి పురుగులు ఉన్న పిల్లలు పోషక ఆహార లోపంతో రక్త హీనతతో ఎప్పుడు నీరసంగా అలసటతో ఉంటారని అన్నారు. పొట్ట లావుగా ఉండి నిండు కుండా మాదిరిగా ఉంటుందని శారీరక పెరుగుదల లోపంతో మానసికఅభివృద్ధిలో మందకొడిగా ఉంటారని అన్నారు. అన్నం తిన్న ఇరువై నిమిషాల తర్వాత టాబ్లెట్‌ను వేయాలని,




ఆటాబ్లెట్‌ను నమిలి మింగేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రంలో ఎంపిడిఓ వేణుగోపాల్‌రావు, డాక్టర్ శైలేంద్ర, ఎస్‌హెచ్ఓ ప్రసాద్, రవి నాయక్, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యార్థి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కదారి అభినివేష్ ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పి. మోహన్ తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రతిభ పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబర్చి స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్‌పర్సన్ ఒరుగంటి నర్మద, స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

# సిరిసిల్ల వికాస్ డిగ్రీ పీజీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

వివిధ కంపెనీలలో 55మంది వికాస్ విద్యార్థులు సెలెక్ట్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణంలోని వికాస్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శనివారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. క్యాంపస్ డ్రైవ్‌లో వికాస్ కళాశాలకు చెందిన 300పైగా విద్యార్థులు పాల్గొన్నారు. అజాస్ సాఫ్ట్‌వేర్ సొలిసియన్‌లో 11 మంది విద్యార్థులు, సెవన్ టెక్ ఐటి సోలిసియన్‌లో 7 మంది విద్యార్థులు, థర్డ్ ఐటిలో 29 మంది విద్యార్థులు, ఆక్సిస్ బ్యాంక్‌లో 18 మంది విద్యార్థులు సెలెక్టయ్యారు. సెలెక్టయిన విద్యార్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందచేశారు. సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ చొప్పదండి ప్రకాశ్, చేతుల మీదుగా విద్యార్థులకు అసాయింట్మెంట్ ఆర్డర్స్‌ను అందించారు. కార్యక్రమంలో వికాస్ కళాశాల యజమాన్యం గుగ్గిళ్ళ జగన్‌డౌడ్, మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# వర్షాకాలపు వరి పంటలపై సీఎం స్పష్టత ఇవ్వాలని ట్విట్టర్ ద్వారా విజ్ఞప్తి

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



వర్షాకాలపు వరి పంటలపై సీఎం స్పష్టత ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల లింబాద్రి ట్విట్టర్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసి సమావేశంలో మాట్లాడుతూ వర్షాకాలపు వరి పంటల ద్వారా రైతులు అధికంగా దొడ్డు రకపు వరి పంటలు వేస్తారని దొడ్డు రకపు వడ్లకు కూడా సీఎం బోనస్ ఇవ్వాలని విజ్ఞపత్తి చేశారు. పండించి పంటలకు గిట్టుబాటు ధర ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. సన్న రకపు వడ్లకు, దొడ్డు రకపు రకపు వడ్లకు బోనస్ ప్రకటించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీఎస్పీ కోరుట్ల నియోజకవర్గం ఇంఛార్జి మారంపల్లి శ్రీధర్, ఉపాధ్యక్షులు చెప్యాల సూరజ్, నాయకులు నరేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంగురాళ్లు ఉంగరాలతో వ్యాధులు నయం కావు

– ఎంపిటిసిల ఫోరం మండల కన్వీనర్ సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త:** రంగరాళ్లు ఉంగరాలతో వ్యాధులను నయం చేస్తామని తిరుగుతున్న మోసగాళ్లను నమ్మవద్దని ఎంపిటిసిల ఫోరం మండల కన్వీనర్ సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో రంగు రాళ్ల ఉంగరాలతో వ్యాధులను నయం చేస్తమంటూ ఆ గ్రామానికి వచ్చిన గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన వ్యక్తిని ఆయన అడ్డుకుని గ్రామంలోకి రావద్దని హెచ్చరించారు. అమయక ప్రజల బలహీనతలను అసరాగా చేసుకుని ఉంగరాలు రంగురాళ్ల పేరుతో ప్రజలను మోసం చేయాలనే వారిపై పోలీసులు కేసు నమోదు చేయాలని కోరారు. కరీంనగర్ కమీషనర్ ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# వాసవీ దేవాలయం 44వ వార్షికోత్సవం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



వాసవీ దేవాలయం 44వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నవగ్రహ పూజ కలశపూజ, పంచామృత, అభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిపారు. పురోహితులు భాస్కర్ శర్మ బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎల్మీ రవి, వాసవీ దేవాలయం అధ్యక్షుడు చాద సురేష్, వాసవీ గార్డెన్ అధ్యక్షుడు పడిగెల శ్రీనివాస్, బండారి శివ, చాద చందు, చిట్టిమెల్లి శ్రీనివాస్, ఎలగందుల సంతోష్, బండారి గోపి, చింత లవకుమార్, జోన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్ద పారిశుధ్య పనులు చేసిన మున్సిపల్ సిబ్బంది

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ టి. మోహన్ ఆదేశాలతో సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా వెంకట్రావుపేట ఈద్గా వద్ద పారిశుద్య పనులు చేపట్టడం జరిగింది. చైర్‌పర్సన్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ రోజు నమాజ్‌కి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పారిశుద్య పనులు తక్షణమే చేపట్టాలని బక్రీద్ పండుగ సామరస్యంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# వర్షాలు కురువాలని జలాభిషేకం



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** వర్షాలు సమృద్ధిగా కురువాలని వెల్లుల్ల గ్రామంలో అన్ని ఆంజనేయ స్వామి ఆలయాలల్లో మహిళలు శనివారం జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు డప్పు చప్పుళ్ళ మధ్య బిందెలలో గంగజలం ఊరేగింపుగా తీసుకొని వెళ్ళి గ్రామంలో అన్ని ఆలయాల్లో విగ్రహాలకు జలాభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు కురియాలని, పంటలు సమృద్ధిగా పండాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డెత్ క్లయిమ్ చెక్ పంపిణీ

**మల్లాపూర్, ప్రభాతవార్త:** మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ గ్రామానికి చెందిన కర్రె పెంటయ్య భార్య గంగు మృతి చెందగా నామిని పెంటయ్యకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు డెత్ క్లయిమ్ చెక్‌ను పంపిణీ చేశారు. రూ. 6,30,000/-ల చెక్కును పలువురు ప్రజాప్రతినిధులతో ఇన్సూరెన్స్ సిబ్బంది అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాపురెడ్డి, ఏజీఎం యం. రాము, అసిస్టెంట్ మేనేజర్ పిల్ల ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*

హుజురాబాద్ నియోజకవర్గ 5 మండలాల పరిధిలోని పట్టణ, గ్రామీణ పాఠశాలలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తామని, మౌళిక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యతను ఉపాధ్యాయులు స్వీకరించాలని హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ స్థాయి విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి కరీంనగర్ జిల్లా చైర్ పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్మన్లు తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, గందె రాధిక, 5 మండలాల మండల విద్యాధికారులు, మున్సిపాలిటీల కమీషనర్లు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. నియోజకవర్గంలోని పాఠశాలల సమస్యలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపడతామని, మీలో ఒకడికిగా పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గత విద్యా సంవత్సరం నియోజకవర్గంలో 93 శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులను, విద్యాశాఖ అధికారులను వందశాతం ఉత్తీర్ణులు అయిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అభినందించారు. నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచాలని, తరగతి గదులను ఆకర్షనీయంగా చేయాలని, ఉపాధ్యాయుల కృషి మీదనే పాఠశాలల బలోపేతం ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు రానున్న వారం రోజుల్లో ఘనంగా సన్మానించే కార్యక్రమం ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. దీని వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు స్ఫూర్తి పొందుతారని, విద్యాసంవత్సరం ప్రారంభం అయిందని, విద్యార్థుల సంఖ్యను పాఠశాలలలో పెంచడానికి మంచి ఫలితాలు రాబట్టడానికి జూన్ మాసం నుండే ప్రణాళికలు ప్రారంభించుకోవాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎంఈవోలకు, ప్రధానోపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపిపి ఇరుమల్ల రాణి, జడ్పిటిసి సభ్యుడు పడిదాం బక్కారెడ్డి, పలు మండలాల ఎంఈవోలు కేతిరి వెంకట నర్సింహ రెడ్డి, విడుపు శ్రీనివాస్, ఈ. రామ్ కిషన్ రాజు, మున్సిపల్ కమీషనర్ సల్వాది సమ్మయ్య, అనేక గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.

# ఆర్యవైశ్యుల లక్ష్యం పేదల సంక్షేమం

## వాసవి క్లబ్ ఉపాధ్యక్షుడు



*వీణవంక, ప్రభాత వార్త:*

ఆర్యవైశ్యుల లక్ష్యం పేదల సంక్షేమం కోసమే పాటుపడడమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు అన్నారు. వీణవంక మండల కేంద్రంలో వాసవి క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం డాన్ టూ డస్క్ కార్యక్రమం వీణవంక మండల వాసవి క్లబ్ అధ్యక్షుడు రామిడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. దీనికిముఖ్య అతిథిగా హాజరైనా సుబ్బారావును వాసవి క్లబ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాసవి మాత ఆశీస్సులతో మరింత సభ్యులను క్లబ్ లో చేరిపిస్తూ ముందు తీసుకెళ్ళాలని అన్నారు. రీజియన్ కార్యదర్శి గందె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... సుబ్బారావు అంచలంచెలుగా ఒదిగిన తీరును వివరిస్తూ ఆయన సేవలను కొనియాడారు. రీజియన్ చైర్‌పర్సన్ గంప సురేందర్ మాట్లాడుతూ.... నేడు వాసవి క్లబ్ సభ్యత్వం లక్షా వరకు చేరుకుందని, వీణవంక క్లబ్ ఆధ్వర్యంలో సభ్యత్వాలను చేర్పిస్తూ క్లబ్ ను ముందుకు తీసుకెళ్ళాలని అన్నారు. అనంతరం బజార్ చిరు వ్యాపారులకు కిట్స్, బ్లూ కోట్ పోలీసులకు టవల్స్ తో మాస్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాగమల్ల కోటేశ్వర్, క్లబ్ కార్యదర్శి, కోశాధికారితో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## - మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతిపత్రం ఇచ్చిన సిఐటియు

*మంథని - ప్రభాతవార్త*

ప్రభుత్వం నిర్ణయించే రెండవ పిఆర్‌సిలో మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలని అదేవిధంగా మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శనివారం సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్మికులు చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జివో ఆర్‌టి నంబర్ 10,37లో ప్రతిపాదించిన మున్సిపాలిటిలో కాంట్రక్టు అవుట్‌సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పగించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జివో ఆర్‌టి 60, 63లో నిర్ణయించిన విధంగా కేటగిరిల వారిగా వేతనాలు అమలు చేయాలని ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, ఎన్‌ఎంఆర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న వేతనాలు రూ.21,000 ఇక్కడ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్ల సందీప్, మున్సిపల్ యూనియన్ నాయకులు చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య, రాజయ్య, మల్లేశ్, పోసమ్మ తదితరులు పాల్గొన్నారు.




### పేదలకు అండగా

# ఎమ్మెల్యే విజ్జన్న

## ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హస్పటల్ లో చేరగా సుధాకర్ రెడ్డికి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ద్వారా 2,30,000 రూపాయల ఎల్ఓసి చెక్కును శనివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు స్వయంగా నిమ్స్ ఆసుపత్రికి వెళ్ళి సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉండి ఆదుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ కుమార్ ని ఢిల్లీలోని వారి కేంద్ర హోంశాఖ కార్యాలయంలో బిజెపి కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# బండలింగాపూర్ పెద్దమ్మతల్లి జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

*మెట్‌పల్లి, ప్రభాతవార్త:*

మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో పెద్దమ్మతల్లి జాతర ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలతో వర్షాలు మంచిగపడి పంటలు బాగాపండాలని దీనితో రైతులు మరియు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జంగిటి రాజేందర్, ముదిరాజ్ నాయకులు రెండ్ల రమేష్, శ్రీనివాస్, జెట్టి లక్ష్మణ్, నరేష్‌రెడ్డి, దొంతుల శ్రీకాంత్, జంగిడి శ్రీధర్, పల్లికొండ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ప్రతి సోమవారం విద్యుత్ శాఖ ప్రజావాణి

**వినియోగదారుల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్**
**కన్స్యూమర్స్ విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి**
**కరంటు శౌర్యానికి పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవు**
**ములుగు డివిజనల్ ఇంజీనీర్ పి. నాగేశ్వర్ రావు**

*ములుగు, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా వారి ఫిర్యాదులు తీసుకొని సకాలంలో పరిష్కరించేందుకు ఎన్పీడీసీఎల్ పరిధిలోని 16 సర్కిళ్ల లో ప్రతి సోమవారం విద్యుత్ శాఖ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ములుగు డివిజనల్ ఇంజీనీర్ పి. నాగేశ్వర్ రావు శనివారం ప్రకటన విడుదల చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ప్రతీ సోమవారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు డివిజనల్ ఆఫీస్, సబ్ డివిజనల్ ఆఫీస్, ఈఆర్వో, సెక్షన్ ఆఫీసలలో, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్కిల్ ఆఫీస్‌లో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. వినియోగదారులు చేసే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేలా చూస్తామన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ లోని పోర్టల్‌ను కన్స్యూమర్ రిసెప్షెన్ డెస్క్‌ల కు అనుసంధానం చేసి విద్యుత్ ప్రజావాణి అనే మరొక పోర్టల్‌ను ఏర్పాటు చేసి వినియోగదారులకు మరింత చేరువ చేస్తున్నామని డీఈ పేర్కొన్నారు. అలాగే విద్యుత్ వినియోగదారులకు తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ శాఖ ఆధ్వ ర్యంలో మెరుగైన విద్యుత్‌ను అంది స్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుం బానికి జీరో బిల్లు ఇస్తు న్నామని ఆయన పేర్కొన్నారు. అయితే విద్యుత్ వినియోగ దారులు ఎప్పటికప్పుడు ప్రతి నెల బిల్లులు చెల్లించాలని డీఈ పి. నాగేశ్వర్ రావు తెలిపారు. బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం చేస్తే అపరాద రుసుముతో చెల్లించాల్సి వస్తుందని, అలా కూడా విద్యుత్ బిల్లులు చెల్లించకుంటే విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని ఆయన వివరించారు. అలాగే విద్యు శౌర్యానికి పాల్పడటం చట్టరీత్య నేరమని, విద్యుత్ శౌర్యానికి పాల్పడకుండా ప్రతి ఒక్కరు ఇంటికి మీటరు తీసుకొని దర్జాగా కరంటును వినియోగించుకోవచ్చునని డీఈ నాగేశ్వర్ రావు తెలిపారు.



# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి ఓ వరం

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, జూన్ 15, ప్రభాతవార్త*

పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం వరంలాంటిదని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. పరకాల నియోజకవర్గం పరిధిలోని 33మంది లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి కార్యక్రమాలను ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలో భాగంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల పక్షాన పనిచేస్తుందని, గత ప్రభుత్వంలో ఉన్న పథకాలను కూడా కొనసాగిస్తూ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పాలన కొనసాగిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను సీఎం



ఏదో ఒక రూపంలో ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తక్కలపల్లి స్వర్ణలత, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పత్తి విత్తనాల బ్లాక్ దందా

**మొదటి పేజీ తరువాయి :**

అధిక ధరలు విక్రయాలపై దృష్టి సారించడం లేదు. దీంతో పరకాల డివిజన్ పరిధిలో కొందరు దళారులు మార్కెట్‌లో పత్తి విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. పెరిగిన విత్తన ధరలతోనే ఇబ్బందులు పడుతున్న రైతులు బ్లాక్ దందాతో మరింత నష్టపోతున్నారు. పరకాల డివిజన్ పరిధిలో ఈ వానాకాలం సీజన్ గత సీజన్ కంటే ఎక్కువ ఎకరాల్లో సాగు అంచనాలు ఉండగా వీటిలో ఎక్కువ శాతం పత్తిని సాగు చేయనున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. డివిజన్ పరిధిలోని మండలాల్లో పత్తి అధికంగా సాగు చేస్తారు.అయితే కొన్ని బ్రాండెడ్ కంపెనీల పత్తి విత్తనాల స్టాకు తక్కువగా ఉందని ఆశించిన రీతిలో సరఫరా చేయలేక పోతున్నామని పత్తి విత్తనాల కంపెనీలు డీలర్లు చెప్తున్నారు. గత ఏడాది దిగుబడి ఎక్కువ వచ్చిన రకాలను రైతులకు ఇవ్వకుండా కృత్రిమ కొరత చూపుతూ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కొన్ని బ్రాండెడ్ కంపెనీల విత్తనాలకు మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. ఇదే అదునుగా డీలర్లు మార్కెట్‌లో ఆ విత్తనాలు అందుబాటులో ఉంచకుండా వ్యాపారులు చూస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇంకా గతేడాది ఈ కంపెనీ విత్తనాలు సాగు చేయగా ఎకరాకు 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చిందని రైతులు పేర్కొంటున్నారు. ఆ విత్తనాలు కావాలని దుకాణాల వద్దకు వెళ్ళితే లేవని చెబుతున్నారని ధర ఎక్కువ ఇస్తామంటే సుమారు 450 గ్రాముల విత్తన ప్యాకెట్ ధర ఉదాహరణకు రూ.868 ఉండగా






రూ.2వేల నుండి 2500 వరకు విక్రయిస్తున్నారు. బిల్లు మాత్రం ఎమ్మార్పి ధరకే రాసి ఇస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్న మార్కెట్‌లో డిమాండ్ ఉన్న విత్తనాలు మాత్రం కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. వర్షాలు ప్రారంభం అయిన వ్యాపారులు సహక రించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు వ్యాపారులు పత్తి విత్తనాలు గోదాంలలో, ఇతర చోట్ల నిల్వ ఉంచి అధిక ధర చెల్లించిన వారికి తెచ్చి ఇస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. నకిలీ కాలం చెల్లిన విత్తనాలు మందులు సైతం గోదాముల్లో ఉన్నప్పటికి అధికారులు మాత్రం నామమాత్రంగా దుకాణాల్లో తనిఖీలు చేసి చేతులు దులుపు కుంటున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇదంతా వ్యవసాయాధికారులకు తెలిసే జరుగుతుందని రైతు సంఘాల నాయకులు ఆరో పిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతా ధికారులు గాని జిల్లా కలెక్టర్‌గాని స్పందించి విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు, డీలర్లు వారికి సహకరిస్తున్న స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని పత్తి విత్తనాల ధరలను నియంత్రించి అన్ని రకాల కంపెనీల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని రైతులు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు. రైతులు అడిగిన విత్తన ప్యాకెట్లు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# టిజిఆర్‌టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ జాస్తి శ్రీలత బదిలీ

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

గత రెండు సంవత్సరాల నుండి ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్‌గా పనిచేసిన జాస్తి శ్రీలత హైదరాబాద్ జోన్ రంగారెడ్డి జిల్లా రీజినల్ మేనేజర్‌గా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో హైదరాబాద్ చార్మినార్ డివిజన్ డిప్యూటి రీజినల్ మేనేజర్(ఓ)గా పనిచేసిన డి.విజబాను ప్రమోషన్‌పై వరంగల్ రీజినల్ మేనేజర్‌గా వరంగల్ రీజియన్‌కి వస్తున్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందిస్తున్నాం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి వైద్యులు సమయపాలన పటించి రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యకళాశాలలో ఎమైన అవసరాలుంటే తన దృష్టికి తీసుకరావాలని వాటి పరిష్కారం దిశగా కృషిచేస్తానన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది దురుసుగా ప్రవర్తించకుండా వారికి సరైన వైద్యచికిత్స అందించే విధంగా కృషిచేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, వైద్యులు వెంకన్న, వెంకట్రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

*నర్సంపేట, ప్రభాతవార్త*



నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని,పాఠ్య పుస్తకాలను, యూని ఫామ్‌లను వెంటనే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కారించాలని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారధి మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని,ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని ప్రతి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని విద్యాశాఖ కార్యాలయంలో అధికారి భరత్‌కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు స్టాలిన్, సిద్దు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న వాహన విడి పరికరాలకు వేలం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



ఈ నెల 19 బుధవారం జిల్లా పోలీస్ శాఖకు సంబంధించి నిరుప యోగంగా ఉన్న వాహన విడి పరికరాలకు ప్రభుత్వం మార్గ దర్శ కాలను అనుసరించి జిల్లా ఆర్మ్డ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో వేలం నిర్వహించనున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ వేలంలో ప్రజలు ఎవరైనా పాల్గొనవచ్చున, ఈ వేలం ప్రక్రియ తేది 19.06.2024 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని, వేలంలో పాల్గనేవారు, తమ ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో పాటు, రూ. 3000 రుసుము తిరిగి చెల్లించడం జరుగుతుందని, వేలం గురించి మరిన్ని వివరాలకు అర్మ్డ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఎంటీఓ కిరణ్ ను 8712658170 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చునని ఎస్పి తెలిపారు.

# కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్‌తో కలిసి 9వ డివిజన్‌లో పర్యటన

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త

కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి బల్దియా పరిధి 9వ డివిజన్‌లో పర్యటించారు. అలంకార్ జంక్షన్, కాకతీయ కాలనీ, యాదవనగర్, ఈఎల్ఎస్ఆర్, అమృత థియేటర్, హన్మకొండ పోస్టాఫీసు, ఆఫీసు చౌరస్తా ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి పనులు, శానిటేషన్, డిసిల్టింగ్ పనులు పరిశీలించారు. సమర్థ నిర్వహణకు సంబంధిత అధికారులకు మేయర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాకతీయ కాలనీలో కల్వర్టు సరిగ్గా లేనందున నూతనంగా నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 100 ఫీట్ రోడ్డు ప్రాంతంలో రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు పంపించడం, మంజూరు కావడం జరిగిందని, ఆ నిర్మాణ పనులను వెంటనే



ప్రారంభించాలన్నారు. ఇదే ప్రాంతంలో నిర్మాణ వ్యర్థాలు రోడ్డుపై ఉన్నందున ఆ యాజమానికి లీట్టర్ పెనాల్టీ విధించాలని అధికారులను ఆదేశించారు. అమృత టాకీస్ ఏరియాలో డ్రైన్ నుంచి తీసిన సిల్ట్‌ను పరిశీలించి వర్షాకాలం నేపథ్యంలో సిల్ట్ తొలగింపు ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ చీకటి శారద ఆనంద్, ఎస్ఈ కృష్ణారావు, సిఎంహెచ్ఓ డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈ రాజయ్య, డిఇ రవికుమార్, ఏఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కెనడాలో ఎమ్మెల్యే దొంతికి ఘన స్వాగతం

### -కెనడా తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి సన్మానం

నర్సంపేట, జూన్ 15, ప్రభాతవార్త

విదేశీ పర్యటనలో భాగంగా కెనడాలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్మించి ఆట మహాసభలకు ఆహ్వానం తీసుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అమెరికా పర్యటన పూర్తి చేసు కున్న అనంతరం అక్కడి నుండి కెనడా దేశం పర్యటనకు వెళ్లిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కెనడాలో పర్యటిస్తున్న సంద ర్భంలో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్(టిడిఎఫ్) ఆధ్వర్యంలో ఫోరం సభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి ప్రవాస భారతీయులు శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఫోరం సభ్యులు నర్సంపేట ప్రాంత అభివృద్ధికి దొంతి చేసిన సేవలను కొనియాడారు.నర్సంపేట అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే మట్లాడుతూ కెనడాలో ఉన్న తెలుగు వారందరి కలయికతో నిర్వహించిన ఈ అపూర్వ సమ్మేళనం తనకు ఎంతో



సంతోషాన్ని ఇచ్చిందన్నారు.తనకు పెద్ద ఎత్తున స్వాగతం పలికి సన్మానించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ అభివృద్ధి ఎన్నారైల సహ కారం మరువలేనన్నారు.తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సభ్యులు రాజ కీయంగా,ఆర్థికంగా సామాజికంగా రాణించి ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాం క్షించారు. రోశ భారతీయులు ఐక్యంగా ఉంటూ తెలంగాణతో పాటు నర్సంపేట ప్రాంత అభివృద్ధికి మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెనడా తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

## క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎంపి డా.కడియం కావ్య

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



ధర్మసాగర్ మండలం కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన వరంగల్ ఎంపి డా.కడియం కావ్యకి రెవరెండ్ డాక్టర్ సంఘాల పాల్సన్ రాజ్, రెవరెండ్ డా.గోపు జయప్రకాష్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆసియాలో అతిపెద్ద చర్చి అయిన కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరానికి వేలాదిగా తరలిస్తూ భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. నెల రోజుల్లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌తో పాటు ఇక్కడ డ్రైనేజీ నిర్మాణ పనులకు మంజూరు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో కలెక్టర్ల బదిలీ

మొదటి పేజీ తరువాయి :

రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో నలుగురు కలెక్టర్లను బదిలీ చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పి. ప్రావీణ్యను హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్‌గా సత్య శారదాదేవిని నియమించారు. 2015 బ్యాచ్‌కు చెందిన సత్య శారదాదేవి వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇంతకాలం హనుమకొండ కలెక్టర్‌గా పనిచేసిన సిక్తా పట్నాయక్‌ను నారాయణ పేట కలెక్టర్‌గా బదిలీ చేశారు. వికారాబాద్ అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వ ర్తిస్తున్న రాహుల్ శర్మను





జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్‌గా నియ మించారు. జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ టీఎస్.దివాకర్‌ను ములుగు జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. కాగా, ఇంతకాలం భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన భవేశ్‌మిశ్రా, ములుగు జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వర్తించిన ఇలా త్రిపాఠికి ఎక్కడా పోస్టింగ్ కేటాయించలేదు.







## అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయండి

### అధికారులతో సమీక్షలో మేయర్ గుండు సుధారాణి

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త



జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో డివిజన్ల వారీగా కూలం కషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహా నగరంలో పట్టణ ప్రగతి, జనరల్ ఫండ్, సిఎంఏ, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, స్మార్ట్ సిటీ తదితర పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనుల ప్రగతి సమీక్షించి సకాలంలో పూర్తి చేయడంతో పాటు టెండర్ అయిన పనులను తక్షణమే ప్రారంభించాలని, జనరల్ ఫండ్ కింద ఇంకా మిగిలి ఉన్న పనులకు వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలు ఈఈలు శ్రీనివాసరావు, సంజయ్ కుమార్, డిఇలు రవికుమార్, సంతోష్‌బాబు, రవి కిరణ్, సారంగం రంగారావు, జెఏఓ సరిత, ఏఈలు, పిఆర్ఓ ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్‌హోమ్ సందర్శించిన అదనపు జూనియర్ సివిల్‌జడ్జి సందీప

జనగామ టౌన్, ప్రభాతవార్త :



జనగామ కోర్టు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వ ర్యంలో అదనపు జూని యర్ సివిల్ జడ్జి కె.సందీప జనగామ జిల్లాకేంద్రం లోని బాల-సదన్ (చిల్డ్రన్స్ హోమ్)ను శనివారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె అక్కడి పిల్లల కష్ట సుఖాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఎలా చదువుకుంటున్నారు. ఆహారం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఉత్సాహంగా ఉంచ దానికి పిల్లలతోపాటు పాటలు, పద్యాలు మొదలైనవి పాడించారు. పిల్లలు ఎప్పుడూ సంతోషంగా ఉండాలని అన్నారు. ఇండోర్ గేమ్స్, ఔట్‌డోర్ గేమ్స్ ఏం ఆడుతున్నారని, టీవీ పనిచేస్తుందా అని, భోజనం ఎలా ఉంది, టిఫిన్ పెడుతున్నారా, సిబ్బంది వలన మీకేమైనా బాధలు ఉన్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే స్నానం చేయడానికి సబ్బులు, పేస్టు మొదలగునవి అందిస్తున్నారా అని వారినుంచి ఆరాతీశారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ చీఫ్, న్యాయవాది ఎం.రవీంద్ర, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఇ.జోష్న, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.శ్రీహరి, బాలసదన్ చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ వరుణిక, సిబ్బంది పాల్గొన్నారు.

## కుడా వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అశ్విని తానాజీ వాకడే

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త



కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) వైస్ చైర్మన్‌గా అశ్విని తానాజీ వాకడే శనివారం కూడా కార్యాలయంలో పూర్తి అదనపు బాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా కుడాకు చెందిన ఉన్నతాధికారులు వైస్ చైర్మన్‌కు పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బల్దియా కమిషనర్‌గా విధులు నిర్వ హిస్తున్న క్రమంలో కుడా వైస్ చైర్మన్‌గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో శనివారం వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు.

# టీచర్ నిరంతర విద్యార్థిగా ఉండాలి

**-కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి**

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 15 ప్రభాతవార్త :

టీచింగ్‌లో ఉన్నతం కావాలంటే ఎప్పుడూ నిరంతర విద్యార్థిగా ఉండాలని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ భౌతికశాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ అధ్యక్షతన ప్రభుత్వ పాలిటెక్నికల్ ఇంగ్లీష్, కెమిస్ట్రీ, గణితం, భౌతికశాస్త్రం అధ్యాపకులకు నిర్వహించిన మూడువారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయుడు ఎప్పుడూ నిరంతర విద్యార్థి అని తెలిపారు. వేగవంతంగా వస్తున్న మార్పులు విద్యార్థి చేరడంలో ముందు వరుసలో ఉండాలని అన్నారు. తరగతి బోధనతోపాటు సమాజాన్ని కూడా చదివే విధంగా బోధన ఇతర అంశాలు ఉండాలని అన్నారు. నేర్చుకున్న నూతన



అంశాలు విద్యార్థికి చేరినప్పుడే ఇండస్ట్రియల్ ట్రైనింగ్‌కు సార్థకత అన్నారు. పరిశోధనపై కూడా దృష్టిపెట్టాలని అన్నారు. ఆచార్య టి.సవితాజ్యోత్స్న మాట్లాడుతూ రసాయన శాస్త్ర విభాగం అధిపతి అధ్యాపకులు మరింతగా ముందుండాలని అన్నారు. ఇంగ్లీష్ విభాగ అధిపతి డాక్టర్ బి.దీపా జ్యోతి మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషపై పట్టుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఆ దిశగా విద్యార్థులను తయారుచేయాలని అన్నారు. ఫిజిక్స్ విభాగ అధిపతి డాక్టర్ జి.మంజుల మాట్లాడుతూ ఇంటర్ డిసిప్లిన్ అప్రోచ్ అవసరం అన్నారు. గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఆర్.భార్గవి శర్మ మాట్లాడుతూ కృత్రిమ మేధా నేపథ్యంలో గణితం అధ్యాపకులు ముందువరుసలో ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ మాట్లాడుతూ మరిన్ని విద్య విషయక ప్రోగ్రాంలకు కాకతీయ యూనివర్సిటీ ఎప్పుడూ ఆతిథ్యం ఇస్తుందన్నారు. ఉన్న వసతులు పరిశోధన అభివృద్ధిపై దృష్టిపెట్టాలన్నారు. 43మంది పాల్గొన్న ఈ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో పార్టిసిపేషన్ లకు సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో నాలుగు విభాగాల పాలిటెక్నిక్ అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి తీవ్రగాయాలు

పాలకుర్తి, జూన్ 15 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలో కోతి అనిల్(28) గీతవృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు చెట్టుపైనుంచి జారిపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈసందర్భంగా స్థానికులు గాయపడిన అనిల్‌ను హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈవిషయమై మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోశాల వెంకన్న మాట్లాడుతూ నిరుపేద యువ గీత కార్మికుడు అనిల్ చెట్టుపైనుంచి పడడం బాధాకరమని, ఆయనను ప్రభుత్వం ఆదుకుని ఆర్థికసాయం అందించాలని కోరారు.

## ఎంబి తండాలో నకిలీ విత్తనాల విక్రయాలపై తనిఖీ

రఘునాథపల్లి, జూన్ 15 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలంలోని మంగలిబండ తండా గ్రామంలో నకిలీ వరి విత్తనాలు విక్రయిస్తున్నారని సమాచారం మేరకు మండల వ్యవసాయ అధికారులు, పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. శనివారం మంగళిబండ తండా గ్రామంలోని మహిళ రైతు ఇంట్లో నకిలీ వరివిత్తనాలు విక్రయిస్తున్నారని సమాచారం మేరకు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవో కల్పన, పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. గ్రామంలోని కొంతమంది రైతులు నకిలీ వరివిత్తనాలు విక్రయిస్తున్నారని ఇచ్చిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తమదృష్టికి తీసుకవచ్చినట్లయితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## నర్సంపేటవాసి స్వప్నకు తెలుగు సబ్జెక్టులో పిహెచ్‌డి

నర్సంపేట, జూన్ 15, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం రాంనగర్‌కు చెందిన వసుల స్వప్న తెలుగు సబ్జెక్టులో పీహెచ్‌డీ పట్టాను శనివారం అందుకున్నారు. రవి కంటి వసుందన్ వచనాలు- సమగ్ర అధ్యాయనం అనే శీర్షికపై అధ్యాయనం చేసినందుకు ఈ పీహెచ్‌డీ వచ్చింది. కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ వాకాటి కరుణ చేతుల మీదుగా శనివారం అందుకున్నారు. స్వప్న గతంలో 20 జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొన్నారు. పలు రచనలు పబ్లికేషన్స్ కావడం జరిగింది. స్వప్నకు పీహెచ్‌డీ రావడం పట్ల పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## స్థానికంలో బిజెపి జెండా ఎగురవేస్తాం

**-బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ కాళిప్రసాద్‌రావు**

పరకాల, జూన్ 15, ప్రభాతవార్త



పరకాల నియోజక వర్గంలో రాభోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగురవేస్తామని ఆ పార్టీకి చెందిన రాష్ట్ర నాయకుడు డాక్టర్ కాళిప్రసాద్‌రావు పెసరు విజయచందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో వారు శనివారం విలేకరులతో మాట్లాడారు. రానున్న స్థానిక సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపిటిసి జడ్పిటిసి పురపాలక సంఘాల్లో కౌన్సిలర్ స్థానాలతో పాటు, చైర్మన్ పదవిని చేసుకుంటామన్నారు. గతంలో నాలుగు ఎంపీ స్థానాలు ఉన్న తెలంగాణలో బిజెపి ఎనిమిది స్థానాలను గెలుచుకుందని చెప్పారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బిజెపి విజయదుందుభి మోగిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రైతుబంధు, రుణమాఫీ, ఇలాంటి ఎన్నో వాగ్దానాలు చేసి ఇప్పటి వరకు ఏవి నెరవేర్చలేదని, ప్రజలందరు కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత ఉన్నారని అన్నారు. రాభోయే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి 88 సీట్లు సాధించడమే మా లక్ష్యంగా వ్యవహరిస్తామని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పాలనలో గత పది సంవత్సరాల నుండి ప్రజలను దోచుకున్న గ్యాంగ్ నాయకులే తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి మళ్లీ ప్రజలను దోచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాభోయే ఎన్నికల్లో ఎదురులేని పార్టీగా బిజెపి ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్‌రెడ్డి మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీలో కాషాయజెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని గుర్తు చేశారు. ప్రపంచ యావత్తు భారత దేశంలో బిజెపి గెలుపు కోసమే ఎదురు చూశారని గుర్తు చేశారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల కోడ్ పూర్తయిందని వెంటనే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని గుర్తు చేశారు. పరకాల దామెర చెరువు ట్యాంక్ బండ్, చలివాగు చెక్‌డ్యాం, వంద పడకల ఆసుపత్రి, పరకాల మురుగు కాలవ నిర్మాణం లాంటి ఎన్నో సమస్యలు ఉన్నాయని రాభోయే వర్షాకాలంలో పరకాల పట్టణానికి వరద ముంపు ఉందని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ప్రజల సమస్యలపై పరిష్కారం కోసం బిజెపి పార్టీ ఎప్పటికీ పోరాటం చేస్తూనే ఉంటుందని, ప్రతి సమస్యపై పరిష్కారం కోసం బిజెపి పార్టీ ఎప్పటికి పోరాటం చేస్తూనే ఉంటుందని, ప్రతి సమస్యల పరిష్కారం కోసం బిజెపి ప్రజల పక్షాన ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవుని మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పిజయంత్‌లాల్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణచారి, కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, సీనియర్ నాయకులు దగ్గు విజేందర్‌రావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముల్కా ప్రసాద్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు నిరంజన్, కుక్కల విజయ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజువీరు, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, నాగెల్లి రంజిత్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, శక్తి కేంద్రం ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జనగామ టౌన్, జూన్ 15 ప్రభాతవార్త :

విద్యుత్ సరఫరాలో అంతరాయం సందర్భంగా ఆయా ఫీడర్లలోని ప్రజలు సహకరించాలని విద్యుత్‌శాఖ ఎఇఇ రామగిరి మధు శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. నేడు (ఆదివారం) గవర్నమెంట్ హాస్పటల్, గీతానగర్ 11కెవి ఫీడర్లలో అత్యవసర పనుల కారణంగా ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని, ఆయా ఫీడర్ల ప్రజలు మా విద్యుత్ సిబ్బందితో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## తెలుగు విభాగంలో స్వప్నకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 15 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ పరిశోధకురాలు పి.స్వప్నకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ పి.స్వప్న "రావికంటి వసునందన్ వచన రచనలు- సమగ్ర అధ్యయనం" అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య బన్న ఐలయ్య పర్యవేక్షణలో పూర్తిచేశారు. పరకాలకు చెందిన డాక్టర్ పి.స్వప్నను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జాబ్‌మేళాలో 12మంది ఎంపిక

జనగామ టౌన్, జూన్ 15 ప్రభాతవార్త :




శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ వారు నిర్వహించిన జాబ్‌మేళాలో 12మంది అభ్యర్థులను ఎంపికచేసినట్లు జిల్లా కార్యాలయ అధికారిణి ఉమారాణి తెలిపారు. శనివారం జనగామ జిల్లా ఉపాధి ఉపాధికార్యాలయం వారి ఆధ్వర్యంలో ఐడీఓసి కలెక్టరేట్‌లో జరిగిన జాబ్‌మేళాలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ వారు పాల్గొని బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్‌కు చెందిన 10 ఉద్యోగాలకు, అలాగే బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్స్‌కు చెందిన 10 ఉద్యోగాలు మొత్తం 20 ఉద్యోగాలకు జరిగిన ఇంటర్వ్యూలలో 63మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఇందులో 43మంది ఇంటర్వ్యూలో పాల్గొనగా వారిలో నుంచి 12మందిని బిజినెస్ డెవలప్‌మెంట్, ఎగ్జిక్యూటీవ్ ఉద్యోగాలకు ఫైనల్ అభ్యర్థులుగా ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఈ జాబ్‌మేళా కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారిణి సిహెచ్.ఉమారాణి, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ వారి తరుపున డివిజనల్ మేనేజర్ బి.వినయ్‌కుమార్, వరంగల్ బ్రాంచ్ మేనేజర్ బి.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

పాలకుర్తి, జూన్ 15 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో ఇటీవల మృతిచెందిన గుంజే యాదగిరి కుటుంబాన్ని శనివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు వడ్డెర కులస్తుల పెద్దలతో కలిసి 25కిలోల బియ్యం అందచేసినట్లు మాజీ వార్డుసభ్యులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు వీరమనేని హన్మంతరావు తెలిపారు. పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి ఉపకార వేతనానికి లింగాపురం విద్యార్థి

చెన్నారావుపేట, జూన్ 15, ప్రభాతవార్త



జాతీయ స్థాయి ఉపకారవేతనానికి మండలంలోని లింగాపురం విద్యార్థి ఎంపికయ్యారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఆకులపల్లి అభిషేక్ ప్రతిష్టాత్మక నేషనల్ మేన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం 8వ తరగతి విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఈ స్కాలర్షిప్ పరీక్షను నిర్వహిస్తారు. గత విద్యా సంవత్సరం 2023-24లో నిర్వహించబడిన పరీక్షలో అభిషేక్ ఉత్తీర్ణుడై స్కాలర్షిప్ పొందడానికి అర్హత సాధించాడు. సంవత్సరానికి 12వేల రూపాయల చొప్పున మొత్తం రానున్న నాలుగు సంవత్సరాలకు 48 వేల రూపాయల స్కాలర్షిప్‌ను అభిషేక్ పొందుతున్నాడు. స్కాలర్షిప్ పరీక్షలో ప్రతిభ చాటినందుకు గాను విద్యార్థికి మార్గ నిర్దేశం చేసిన ఉపాధ్యాయ బృందం జయశ్రీ, రమణయ్య, ఇంద్ర కరుణాకర్, సురేష్, పరమేశ్వర్, కుమారస్వామి, రాజ సులోచన, లింగాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సలీం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత అభినందించారు.

## కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి,జూన్ 15, ప్రభాతవార్త



కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపులే గురుకుల పాఠశాల విద్యార్థిని మేధా చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ నిర్వహించిన స్కాలర్‌షిప్‌కు ఎంపికైన సందర్భంగా సర్వనేత్రను శాలువాలతో ఘనంగా సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం ఎప్పుడు అడ్డురాదన్నారు. విద్యార్థిని అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం కృషి చేయాలన్నారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అహర్నిషలు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు మంచి మార్గం చూపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకుమార్, ప్రభాకర్, రాజు, సోమరాణి, కోటి, కిరణ్, బషీర్, కృష్ణమూర్తి, సందీప్, లక్ష్మణ్, వీరేందర్, సునిత, అనిత, సమత, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి

దుగ్గొండి, జూన్ 15, ప్రభాతవార్త

చిన్నపిల్లలకు టీకాలు వేయిస్తే ఎలాంటి వ్యాధులు దరిచేరని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్, భరత్‌కుమార్ అన్నారు. మండలంలోని తొగరురామయ్యపల్లి, బొబ్బిరోనిపల్లి, నారాయణతండా గ్రామాల్లో శనివారం చిన్నపిల్లల టీకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుండి 2 సంవత్సరాల పిల్లలకు టీకాలు వేయిస్తే కోరింత దగ్గ దనుర్వాతం, నీల్ల విరోచనాలు, న్యూమోనియా, మెదడువాపు వ్యాదులు రావన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ వర్షాకాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, ప్రధానోపాధ్యాయురాలు అనురూప, ఏఎన్ఎంలు, ప్రేమలత, బుజ్జమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధుల సంక్షేమానికి సహకరించాలి

చెన్నారావుపేట, జూన్ 15, ప్రభాతవార్త

వయసు పైబడిన వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వాలు సహకరించాలని పలువురు అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శనివారం వయోవృద్ధుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జీవితంలో మలి వయసు ఎంతో ముఖ్యమన్నారు. జీవితాంతం కుటుంబం కోసం శ్రమించిన వయోవృద్ధులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. వివిధ రకాల జబ్బులు వచ్చే ప్రమాదం ఉన్నందున మానసిక వేధింపు లేకుండా ప్రశాంత వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. ఇందుకు కుమారులు, కూతుళ్ల కుటుంబ సభ్యులు సహకరించడం ఎంతో ముఖ్యమన్నారు. అలాగే ప్రభుత్వాలు, నాయకులు సైతం బాధ్య నెరవేర్చాలన్నారు. వరంగంటి మల్లయ్య, ముత్యం సాంబయ్య, పరకాల కొమురయ్య వరంగంటి కుమారస్వామి, నరసింహచారి, సంజీవరెడ్డి, సత్యనారాయణ, కొమ్మాలు, పాల్గొన్నారు.

## రాధక్క త్యాగం మరువలేనిది

నల్లబెల్లి, జూన్ 15, ప్రభాతవార్త



సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ కమ్యూనిస్టు యోదురాలు రాధక్క త్యాగం మరువలేనిదని ఆ పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ పేర్కొన్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామంలో రాధక్క చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ప్రజలపక్షాన ఉంటూ దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావురాలు రాధక్క అని మితవాద రివిజనిస్టు విధానాలతో ప్రజలను మోసం చేస్తూ పాలకవర్గ పార్టీలకు వ్యతిరేకంగా ప్రజల్లో ఉండి ఉద్యమాన్ని నడిపించిన యోధురాలు అని ఆయన గుర్తు చేశారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి వ్యక్తి ముందుకు రావాలని ఆయన కోరారు. ఆమె మరణం పీడిత ప్రజలకు తీరని లోటని అన్నారు. అనంతరం సంతాప సూచికంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎం డివిజన్ కార్యదర్శి జక్కుల తిరుపతి, పీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, రవి, నాయకులు, పరికి రత్నం, రమేష్, రవి, కోటన్న, తదితరులు పాల్గొన్నారు.

## వరుణుడు కరుణించాలని కప్పతల్లి ఆట

### -గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు

నల్లబెల్లి,జూన్ 15, ప్రభాతవార్త



సకాలంలో వర్షాలు కురియాలని సమృద్ధిగా పంటలు పండాలని కోరుతూ నల్లబెల్లి మండల కేంద్రంలో రైతులు, గ్రామస్తులు శనివారం ఘనంగా కప్పతల్లి ఆటను ప్రారంభించారు. ముందుగా స్థానిక అభయాంజనేయస్వామి దేవస్థానంలో జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కప్పతల్లి ఆటను ప్రారంభించి గ్రామంలోని అన్ని వీదులు తిరిగి అనంతరం సీతారామచంద్రస్వామి దేవస్థానం, రాజరాజేశ్వరస్వామి దేవస్థానాలతో పాటు గ్రామ దేవతలకు జలాభిషేకం చేసి అనంతరం పోచమ్మ, పెద్దమ్మతల్లులకు సైతం జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని కప్పతల్లితో ప్రదర్శన నిర్వహిస్తున్న క్రమంలో గ్రామస్తులు వరుణదేవుడికి ప్రార్ధన చేస్తూ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పెరగాలని ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతూ కప్పతల్లికి బిందెలతో నీళ్లు ఆరగించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రభాకర్, నాగరాజు, చిరంజీవి, రాజన్న, గోవర్ధన్, లక్ష్మయ్య, సారయ్య, బిక్షపతి, సురేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## అనాధ ఆశ్రమానికి విరాళం అందజేత

చెన్నారావుపేట, జూన్ 15, ప్రభాతవార్త



వృద్దులు నిరుపేదల సంక్షేమం కోసం దాతలు అనాధ ఆశ్రమానికి విరాళాలు అందించారు. మండలంలోని లింగాపురం గ్రామంలో ఇందూరి రాజు కుమారుడు రుత్విక్ ద్వితీయ వర్ధంతి వేడుకలు శనివారం జరిగాయి. ఇందుకోసం రాజు తన కుమారుడి పేరా రూపాయలు 10,000 విరాళాలని నర్సంపేటలోని మాతృభూమి చారి టబుల్ ట్రస్ట్ అనాధ ఆశ్రమానికి విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ మోహన్ రావు, తప్పెట అఖిల్, కరుణాకర్, కమలాకర్, రాజ్ కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కులాయి కనెక్షన్ల సర్వేను సందర్శించిన డిఎల్‌పిఓ

చెన్నారావుపేట, జూన్ 15, ప్రభాతవార్త



మంచినీటి కులాయి కనెక్షన్ల సర్వే కార్యక్రమాన్ని డీఎల్పీవో వేదవతి శనివారం సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా కనెక్షన్ల సర్వే చేపట్టింది. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సర్వేను డీఎల్పీవో ఆకస్మికంగా పరిశీలించారు. మండలంలోని అమీనాబాద్, చెన్నారావుపేట, గ్రామాల్లో సందర్శించి సర్వే ఎలా చేస్తున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎల్పీవో మాట్లాడుతూ సర్వే పాదర్శకంగా సమర్ధవంతంగా చేపట్టాలన్నారు. ఏ ఒక్క ఇల్లు తప్పిపోకూడదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన యాప్‌లో వెంటనే నమోదు చేయాలన్నారు. ఇందుకు పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండే సకాలంలో సర్వే పూర్తి చేయాలన్నారు. ఇవే కాకుండా వర్షాకాలం మొదలైనందున పారిశుధ్య నివారణ తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌రాజు, కార్యదర్శులు వికాస్, నిట్టు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, జూన్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రంనకు చెందిన కుసుమ జ్యోతి(33) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం ఆర్థిక సహాయం అందించారు. ఇదే గ్రామానికి చెందిన పద్మశాలి మహిళా పొదుపు సంఘం మహిళలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 8వేలు అందించారు. అధ్యక్షురాలు పరిషత్ స్వప్న, సరిత, కందకట్ల అరుణ, చంద్రకళ, కుసుమ, ఆమని, గోరంట్ల రజిత, ముల్క ఉమా స్వరూప తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# పెట్టుబడిదారులదే పెత్తనం

**- ప్రభుత్వ రంగ సంస్థలు పతనం**
**: ప్రొఫెసర్ యుగల్ రాయలు**

*పాల్వంచ, జూన్ 15 - ప్రభాతవార్త:*



ప్రజలచేత ఎన్నుకోబడిన పాలకులు దేశాన్ని నవ్వులపాలు చేస్తున్నారని, వారి కనుసన్నల్లో పెట్టుబడి దారులు పెరిగిపోయి పెత్తనం మొదలు పెట్టారని ప్రొఫెసర్ యుగల్ రాయలు అన్నారు. నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మీ కుమారి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా జరుగుతున్న సీపీఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతుల్లో భాగంగా చివరి రోజు ఆయన నూతన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసం అనే అంశంపై మాట్లాడారు. దేశంలో వ్యవస్థ గాడితప్పుతోందని, పేదలు ఇంకా పేదలుగా, సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతున్నారని, సంపద కొందరి చేతుల్లోనే ఉందని, దాని ఫలాలు వారికి మాత్రమే దక్కుతున్నాయని అన్నారు. యువతకు ఉదోనయగ అవకాశాలు లేక జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయని, పెద్ద పెద్ద చదువులు చదువుకున్న వారు సైతం కొద్దిపాటి జీతాల కోసం కొలువులు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు.

- ప్రజా సమస్యలు ముందుకు తెస్తాం : సాబీర్‌పాషా

దేశం భవిష్యత్తుకు కమ్యూనిస్టుల అవసరం ఉందని మేధావులు ఒప్పుకుంటున్నారని, కమ్యూనిస్టులు దేశంలో బలపడితేనే ప్రజలకు సమన్యాయం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. సీపీఐ జిల్లాస్థాయి శిక్షణా తరగతులు ముగింపు వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. మత పేరిట రాజకీయాలు సరైనవి కావని, దేశ ప్రజలు చెప్పకనే చెప్పారని, దేశంలో బీజేపీకి 400లకు పైగా సీట్లు వస్తాయని



భావించినప్పటికీ చతికిల పడ్డారని మతాధారంగా చేసే రాజకీయాలు తాత్కాలికమే అని అన్నారు. దేశ ప్రజలకు అభివృద్ధి అవసరమని, మతం రాజకీయాలకు అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లోజు అయోధ్య, ముత్యాల విశ్వనాథం, ఏపూరి బ్రహ్మం, సరెడ్డి పుల్లారెడ్డి, సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, చండ్ర నరేంద్రకుమార్, దేవరకొండ శంకర్, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, అడుసుమిల్లి సాయిబాబా, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, భూక్యా దస్రు, డి. సుధాకర్, పద్మనాభరాజు, గుగులోత్ రాంచందర్, బందం నాగయ్య, బొర్రా కేశవులు, రామకృష్ణ, ఉయికే నారాయణ, ఎండీ యూసుఫ్, పి.సతీష్, ధర్మ, వాగబోయిన రమేష్, అనంతనేని సురేష్, మువ్వ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఉన్నా లేకపోయినా

*-ఎర్రజెండా నీడలో ప్రజలపక్షాన అండగా నిలుస్తున్నాం -రాబోయేది యువతరమే నీతి,నిజాయితీ నిబద్ధతతో పనిచేయండి*

***-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్-బీఆర్ఎస్ పార్టీ నుంచి సిపిఐ పార్టీలోకి 20కుటుంబాలు చేరిక***

*ఖమ్మం రూరల్, జూలై 15, ప్రభాతవార్త:*

అధికారం ఉన్న లేకపోయినా ఎర్రజెండా నీడలో ప్రజలపక్షాన అండగా నిలిచామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్డులోని బీఆర్ఎస్ పార్టీ నుంచి 20కుటుంబాలు బీఆర్ఎస్ నాయకుడు బుద్ది రామకృష్ణ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ నాయకులు దండి రంగారావు సారధ్యంలో పార్టీలో చేరాయి. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దండి సురుష్ మాట్లాడారు. ఇక్కడ పనిచేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన్ని చూసి ఎంతో మంది స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారన్నారు. అంతేకానీ అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ప్రలోబాలకు గురిచేస్తూ ఊకదంపుడు హామీలు ఇచ్చి జెండాలు మార్పించుకున్న సంస్కృతి తమది కాదన్నారు. రాబోయే రోజులు యువతరానివేనని నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజల మన్ననలను పొందాలన్నారు. పార్టీలో చేరిన కుటుంబాలకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పార్టీలో చేరిన బుద్ది రామకృష్ణ, బుద్ది జానకి రాములు, బుద్ది అప్పారావు, బుద్ది రవి, బుద్ది వీరనాగులు, బుద్దిఅంజి, బుద్ది రాము, బుద్ది ఉప్పనయ్య, బుద్ది రమణ, బుద్ది వెంకన్న, బుద్ది చిన్న వెంకన్న, బుద్దిరామయ్య, బుద్ది సహదేవ్, బుద్ది రాంకోటయ్య,బుద్ది కృష్ణయ్యలతో పాటు పలు కుటుంబాలు దండి సురేష్ పార్టీ జెండాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, మండల సమితి సభ్యులు మామిడి శంకర్‌రెడ్డి, వెన్నం భాస్కర్,రామిడి రమేష్, వెంపటి సురేందర్, కోట శ్రీనివాసరెడ్డి, వెంపటి వెంకన్న, గణపరపు నాగయ్య, గణపరపు వీరన్న, దొంతగాని వెంకన్న, మేళ్ల చెరువు రవి, బుద్ది నాగేశ్వరరావు, రజబెల్లి రమేష్,నాగరాజు, ఐటియుసి నాయకులు మేళ్లచెరువు గురవయ్య, ఏర్పులబ్రహ్మం, టేకుమట్ల శ్రీను, పొన్నెకంటి చక్రవర్తి, ఏర్పులబాలకృష్ణ, వల్లబోయిన వినోద్, యువజన సంఘం నాయకులు మామిళ్ల శ్రీనాథ్‌రెడ్డి, గణపరపు ఉపేందర్, పొన్నెకంటి అఖిల్, బియ్యాలరాజు, పానమాకుల కృపాకర్, పేరాల ఆనంద్, రెబ్బగొండ్ల గోపి, జేమ్స్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులను ప్రశంసించిన ఎమ్మెల్యే, కలెక్టర్

*చిట్యాల, జూన్ 15, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ రావు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా లు ప్రశంసించారు. వార్షిక పరీక్షల్లో ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 978/1000 మార్కులు సాధించి యు. అజయ్ జిల్లా టాపర్‌గా నిలిచారు. ప్రథమ సంవత్సరంలో 463/470 మార్కులు సాధించి జి మాధురి జిల్లా టాపర్లుగా నిలిచారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో శనివారం విద్యార్థులను, కళాశాల ప్రిన్సిపల్, సిబ్బందిని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులు ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో ప్రైవేటుకు దీటుగా విద్యా బోధనలు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

## అక్రమ చెల్లింపుల కూలి డబ్బులు రికవరీ అయ్యేనా...!?

*చిట్యాల, జూన్ 15, ప్రభాతవార్త*

మండలంలోని నవాబుపేట గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన అక్రమంగ చెల్లించిన కూలీ డబ్బులు రికవరీ అవుతాయా, కావా అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. గత ఏడాది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనుల్లో పనులకు రానీ వ్యక్తుల పేర్లపై రూ. 9 లక్షల కూలీ డబ్బులు అక్రమంగా చెల్లింపులు జరిగాయని గ్రామస్తులు ఆరోపించారు. రాతపూర్వకంగా ఎంపీడీవో, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో శుక్రవారం ఏపీడి నరేష్ గ్రామాన్ని సందర్శించి, గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టారు. గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పథకం బిల్లులను అక్రమంగా సాఫ్ట్వేర్ ఇంజనీర్లకు, పనులకు రాని భూస్వాములు, ప్రజా ప్రతినిధుల పేర్లపై కూలీ డబ్బులు చెల్లించారని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ చేపట్టిన ఏపిడి నరేష్ నివేదికను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించినట్లు తెలిసింది. అక్రమ చెల్లింపులు చేసిన వ్యక్తులపై చర్యలతో పాటు, అక్రమంగా చెల్లించిన కూలీ డబ్బులను రికవరీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటనలో బాధ్యులు ఎవరు, అనే కోణంలో విచారణ జరుగుతున్నట్లు సమాచారం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఏపీఓను జిల్లా అధికారులు ముట్టికాయలు వేసినట్టు తెలిసింది.

## బదిలీ అయిన కలెక్టర్ గౌతమ్‌కు నెలనెలా వెన్నెల నిర్వాహకుల వీడ్కోలు



*ఖమ్మం కల్చరల్, జూన్ 15, ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్‌గా జిల్లాలో తనదైన ముద్ర వేసిన వి.పి.గౌతమ్‌కి నెలనెలా వెన్నెల నిర్వాహకులు డాక్టర్ నాగబత్తిని రవి,అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్ వీడ్కోలు తెలియజేశారు. కళాకారుల పట్ల ఆదరణలతో ఉండే వారని భక్తరామదాసు కళాక్షేత్రంలో అడిగిన వెంటనే మైకులు ఇతర సౌకర్యాలు కల్పించారని అందువల్ల సాంస్కృతిక కార్యక్రమాలు పెరిగాయని జిల్లాతో వారి అనుబంధం మరువలేనిదని తెలియజేశారు.

## మహిళా హోంగార్డ్‌కు సన్మానం

*ఖమ్మం క్రైం,జూన్ 15, ప్రభాతవార్త:*



ఉద్యోగ విరమణ పొందిన బి.సంధ్యా రాణి మహిళా హోం గార్డును పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ పూల మాలలు, శాలు వాలతో ఘనంగా సన్మానిం చారు. పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కమీషనర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని ఇన్‌వర్డ్ సెక్షన్‌లో బాధ్యతాయుతమైన విధులు నిర్వహించి పోలీస్‌శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్‌మెంట్ తన వృత్తికేకానీ తన వ్యక్తిత్వానికి కాదని మీ విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబసభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి సుశీల్‌సింగ్, హోంగార్డ్ ఆర్ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ దత్తురామ్, హోంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ, జాయింట్ సెక్రెటరీ నీరజ, హోంగార్డ్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

*పాల్వంచ, జూన్ 15 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని పూర్వ టీ స్టాల్‌లో జన హృదయనేత మల్లు భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎం తెలంగాణ తొలి డిప్యూటీ సీఎం అయిన భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేశారు. వానపాకుల రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దేవీలాల్ నాయకత్వంలో సంబురాలు జరిగాయి. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రంగారావు, యర్రంశెట్టి ముతనతయ్య, మురళీ నాయక్, ఎండీ మంజూర్, నాగేశ్వరరావు, కొమ్మురాజు విజయ్, ఉపేందర్ నాయక్, వారీ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**-సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**

*మహబూబాబాద్,జూన్15,ప్రభాతవార్త*

గత 18నెలల గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు చెల్లించాలని జిపి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్‌లు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట జిపి కార్మికులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అనేక నెలల నుండి పెండింగ్ వేతనాలు చెల్లించట్లేదని దీంతో తమ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా




సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. మల్టిపర్పస్ విధానాన్ని రద్దుచేయాలన్నారు. అనంతరం డిపివో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరి కుంట్ల నాగన్న, అప్పిరెడ్డి, సుధాకర్, వెరాయినుద్దీన్, లతీఫ్, వెంకన్న, యాకయ్య, జాన్మియా, కనకలక్ష్మి, శిరీష, చంద్రకళ, వెంకటేశ్వర్లు, సురేష్, వీరన్న, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలిక హత్యకు కారకులైన వారిని శిక్షించాలి

*మహబూబాబాద్,జూన్15,ప్రభాతవార్త*



మియాపూర్‌లోని నడిగడ్డతండాలో 12ఏళ్ల మైనర్ బాలికపై హత్యాచారం చేసి హత్యకు కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలం ఎల్లంపేట శివారు లక్ష్మాతండాకు చెందిన బానోత్ నరేష్ కుటుంటం బతుకుదెరువు కోసం హైద్రాబాద్‌కు వలస వెళ్లింది. తన కుమార్తె బి.వసంత(12) కిరాణ దుకాణికి వెళ్లింది. అప్పటి నుండి కనబడక పోవడంతో చుట్టూప్రక్కల వెతికి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. మైనర్ బాలిక అదృశ్యమైన ప్రదేశం నుండి 100మీటర్ల దూరంలోనే కాలిపోయిన ఆమె మృతదేహం లభ్యమైన ఇప్పటి వరకు పోలీసులు అనుమానితులను కూడా పట్టుకోలేదని ఆరోపించారు. సరైన సమయంలో పోలీసులు పట్టించుకుంటే ఇంత ఘోరం జరిగేది కాదన్నారు. ఇప్పటికైనా పూర్తి విచారణ చేపట్టి బాధితులను కఠినంగా శిక్షించాలన్నారు. అదేవిధంగా బాధిత నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగిలాల్‌నాయక్, వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనునాయక్, రమేష్‌నాయక్, పవన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నమ్మించి ఉడాయించిన వ్యాపారి నుండి డబ్బులు ఇప్పించాలి

**-బాధితుల రాస్తారోకో**

*బయ్యారం,జూన్15,ప్రభాతవార్త*

మండలకేంద్రానికి చెందిన కిరాణ వ్యాపారి, రియల్ ఎస్టేట్‌గా గత కొంతకాలంగా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ పేరు ఉండడంతో సులువుగా స్థానికులను నమ్మించి సుమారుగా 200మంది నుండి వడ్డీల రూపంలో పలువురి నుండి సుమారుగా 20కోట్లకు పైగా తీసుకొని ఉడాయించాడు. దీంతో బాధితులు అతని ఇంటి ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం బాధితులు మండలకేంద్రంలోని బస్టాండ్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైటాయించారు. స్థానికుల కథనం ప్రకారం ఈ నెల 9న కైరంకొండ గణేష్ ఎవరికి తెలియకుండా ఉడాయించడంతో ఈనోటా ఆ నోటా స్థానికుల దగ్గర తీసుకున్న అప్పులు ఎక్కడ పోతాయని బావిస్తున్న సందర్భంలో కైరంకొండ గణేష్ ఈ నెల 13,14 తేదీల్లో అప్పులు ఇచ్చిన వారికి లాయర్ నోటీసుల ద్వారా 116మందికి వాట్సప్‌ల ద్వారా నోటీసులు పంపించారు. దీంతో మరింత ఆందోళనకు గురైన బాధితులు బాధితుని ఎంటి ఎదుట ధర్నా నిర్వహించి, రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. వెంటనే కైరంకొండ గణేష్ అతని అన్న రమేష్‌లను అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై ఉపేందర్ బాధితులకు నచ్చచెప్పి న్యాయం జరిగేలా కృషిచేస్తామని హామి ఇచ్చి అక్కడి నుండి పంపించారు.



## సింగరేణి హెల్త్‌క్యాంప్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవాసమితి, సింగరేణి వైద్య ఆరోగ్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని ముత్యాలమ్మనగర్(మదీనానగర్)లో శనివారం ఉచిత హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో ఏరియా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ రవికుమార్ గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం సీజనల్ వ్యాదులపట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది బి.రూపశ్రీ, నాగసాయి, పవన్‌రాజ్, గ్రామస్తులు మహమద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు-ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ వరకు పాదయాత్ర

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :*



ఇటీవల జరిగిన ఎన్నికలలో ఘనవిజయం సాధించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మణుగూరుకు చెందిన టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేదరమెట్ల నాగేశ్వరరావు మొక్కులు చెల్లించుకునేందుకు శనివారం మణుగూరు-ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ వరకు పాదయాత్ర చేపట్టారు. మణుగూరు పీవీకాలనీ క్రాస్‌రోడ్డు శ్రీఅభయాంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి విజయవాడ కనకదుర్గమ్మ గుడికి పాదయాత్రగా బయల్దేరారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుల్లూరి ప్రకాష్, చందా మధు, పసునూరి సీతమ్మ, పసునూరి కృష్ణ, మేదరమెట్ల శ్రీనివాసరావు, ధర్మరాజు శంకర్, మడి శాంతమ్మ, వీరరాజు, వీరయ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి

*మరిపెడ,జూన్15,ప్రభాతవార్త*



వర్షాకాలం సమీపిస్తున్నందున ప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు దరిచేరకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాదులు దూరమవుతున్నాయన్నారు. మురుగు నీరు నిలిచిన చోట బ్లీచింగ్ ఫౌడర్, ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. భోజనం చేసే ముందు సబ్బుతో కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. దగ్గు, జలుబు వచ్చినట్లైతే వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి రావాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ దవాఖానలో సకల సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*మరిపెడ,జూన్15,ప్రభాతవార్త*



విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ప్రజలు, జంతువుల ప్రాణాలను రక్షించేందుకు అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రమాదాల నివారణ కోసమే అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని విద్యుత్‌శాఖ టెక్నికల్ డిఈ సునిత అన్నారు. శనివారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రమాద నివారణ వారోత్సవాల్లో భాగంగా మరిపెడ విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందికి, గాలివారిగూడెంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. దగ్గరల్లోగాని, మీ ఇంట్లో గాని, పొలాల వద్దగాని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను, తీగలను ముట్టుకోవద్దన్నారు. ముఖ్యంగా బట్టలు ఆరేసే దండాలకు విద్యుత్ వైర్లు తగులకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ ప్రవహిస్తున్న వైర్లకు ఎలాంటి అతుకులు లేకుండా చూసుకోవాలన్నారు. ఆరుబయట ఉన్న విద్యుత్ స్థంభాలను తాకవద్దని, పశువులను అన్‌స్తంబాలకు కట్టకూడదని, వర్షంలో రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరికి వెళ్లవద్దన్నారు. మీ యొక్క స్టార్టర్ డబ్బాలను నీటిలో తడువకుండా పైకి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సబ్‌డివిజన్ ఏడిఈ లోక్‌నాద్‌రెడ్డి, ఏఈ పావని, సబ్ ఇంజనీర్ మహమూద్, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## శనిగపురంలో వనభోజనాలు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్15,ప్రభాతవార్త*



మున్సిపాలిటి పరిధిలోని శనిగపురం గ్రామస్థులు శనివారం వనభోజనాలుకు వెళ్లారు. గ్రామ శివారులో కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు మాట్లాడుతూ శ్రీదేవి భూదేవితో సతీసమేతంగా శంకచక్రదారియై కొండపై వెలసిన వెంకటేశ్వరస్వామి భక్తుల కొర్కెలను తీర్చుతున్నాడన్నారు. ప్రతియేటా మృగశిర కార్తె రెండవ శనివారం నాడు గ్రామస్తులంతా కొండమీదకు వనభోజనాలకు వస్తారన్నారు. గ్రామమంతా ఐక్యమత్యంతో, పాడిపంటలు, సుఖసంతోషాలతో ఉండాలని వనభోజనాలకు రావడం జరుగుతుందనాన్రు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బానోత్ హరిసింగ్, సాగర్, శ్రీమన్, ఉపేందర్ రామరాజు, రాంరాథోడ్, గోపన్న, మేరక, పురోహితులు అశోక్, శ్రీనివాసచారి, భక్తులు పాల్గొన్నారు.

## కుటుంబానికి అండగా నిలుస్తాం : రెడ్డి సహకార సొసైటీ

*నర్సింహులపేట,జూన్ 15, ప్రభాతవార్త*



ఇటీవల మండల కేంద్రానికి చెందిన అర్టీసి ఉద్యోగి మంచినీళ్ళ రవీందర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందటంతో,తొర్రూరు రెడ్డి సహకార సొసైటీ ఆధ్వర్యంలో మృతుడు రవీందర్‌రెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన అనంతరం వారు మాట్లాడుతూ...రవీందర్‌రెడ్డి కుటుంబానికి ఎల్లవేళల రెడ్డి సహకార సొసైటీ అండగా ఉంటుందని భరోసా అందించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ముద్దం విక్రమ్‌రెడ్డి,కోశాధికారి వెన్నం రవీందర్‌రెడ్డి,రావుల అనీల్‌రెడ్డి,వలపురెడ్డి సుధీర్‌రెడ్డి,చోటిరెడ్డి బాస్కర్‌రెడ్డి,రఘునాథ రెడ్డి,గ్రామ రెడ్డి సంఘం సభ్యులు రవీందర్‌రెడ్డి,బిక్షం రెడ్డి, వాసు, రవీందర్, ప్రభాకర్, రంజిత్,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటీసి మృతి పలువురు నివాళ్ళు

*ఇనుగుర్తి,జూన్ 15, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటీసి దీకొండ ఐలయ్య (70) శనివారం అనారోగ్య కారణాల వలన మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్,మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్ర,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి విజయ సారధి,బండి పుల్లయ్య,మండల కాంగ్రేస్ అధ్యక్షులు కూరెల్లీ సతీష్‌లు పార్ధివ దేహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.భౌతికాయాన్ని సంధర్శించిన వారిలో జడ్పిటీసి రావుల శ్రీనాధ్‌రెడ్డి,ప్రముఖ వ్యాపారవేత్త వద్దిరాజు కిషన్,కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు నజీర్ ఆహ్మద్,టిఆర్ఎస్ గ్రామపార్టీ అద్యక్షులు బేతుమల్ల చంద్రయ్య,మండల వర్కింగ్ అద్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి,తమ్మడపల్లి కుమార్,గుజ్జునూరి బాబురావు,చిన్నాల కట్టయ్య,సమ్మిగౌడ్,మాజీ సర్పంచ్‌లు దార్ల రాంమూర్తి,మామిడి శోభన్,జాటోతు హరిచంద్,బానోతు రామన్న,గండు రాజు తదితరులు నివాళ్ళర్పించారు.

## వాసవీక్లబ్ సేవలు అభినందనీయం

### - డాన్‌టూడస్క్ ఇన్‌చార్జి శ్రీనివాసగుప్త

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 15 :*

మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో వాసవీక్లబ్, వాసవీవనితా వైభవం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని డాన్‌టూ డస్క్ ఇన్‌చార్జి శ్రీనివాసగుప్త అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం గుట్టమల్లారం గాయత్రీదేవీ ఆలయం ఆవరణలో నిర్వహించిన సేవా కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడారు. ఒకేరోజు రూ.50వేల విలువగల సమాజ సేవా కార్యక్రమాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తొలుత బుగ్గ, రేగులగండి పంచాయతీలకు రూ.15ల విలువ గల రెండు వాటర్‌ట్యాంకులు, నిరుపేద చిరువ్యాపారికి తోపుడుబండి, చిన్నారులకు పుస్తకాలు, కానిస్టేబుల్‌కు రక్షణ కవచాలు, 10మంది అంధులకు చేతికర్రలు అందజేశారు. కేసా రాజేంద్రప్రసాద్, అంజలీ, శ్యామ్, నాగరాజు, వసుంధర, శేషుబాబు, విశ్వనాధగుప్త, బ్రహ్మయ్య, లక్ష్మి, రమేష్, కృష్ణమూర్తి, ఉమ పాల్గొన్నారు.



## టిడిపి నాయకుడు మేదరమెట్లకు ఘనస్వాగతం

*అశ్వాపురం,జూన్15,ప్రభాతవార్త.*



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడు అనూహ్య మెజారిటీతో విజయం సాధించి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మణుగూరుకు చెందిన టిడిపి నాయకుడు మేదరమెట్ల నాగేశ్వరరావు విజయవాడలోని కనకదుర్గమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకునేందుకు ఆలయంవరకు కాలనడకన బయలు దేరగా శనివారం ఆయనకు అశ్వాపురంలో టిడిపి మండల అధ్యక్షుడు తుళ్ళూరి ప్రకాష్ ఆధ్వర్యంలో నాయకులు ఘనస్వాగతం పలికారు.ఆయనతోపాటు అశ్వాపురం మెయిన్ సెంటర్‌నుండి చింతిర్యాల క్రాస్‌రోడ్డువరకు పాదయాత్ర చేసి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రాయల భాస్కరరావు హోం నీడ్స్ సత్యనారాయణ టిడిపి వాసు గడిపూడి రవిశంకర్ ఉడతాని బాబూరావు తుళ్ళూరి రమేష్ ఉండవల్లి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

*అశ్వాపురం,జూన్15,ప్రభాతవార్త.*



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు శనివారం మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండాబత్తుల ఉపేందర్ కేక్ కట్‌చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మారోజు కృష్ణమాచారి తోట నాగయ్య కందాల వెంకటరెడ్డి కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి పగడాల మల్లారెడ్డి నేలపట్ల రమణారెడ్డి పంపన సత్యనారాయణ తోట నర్సయ్య సుతారపు రంగయ్య పగిడిపల్లి కుమార్ పొడకంటి సురేష్ జీడిపెల్లి సత్తిరెడ్డి సురకంటి గంగారెడ్డి సోమ అశోక్‌రెడ్డి కారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ తోలకాలను అడ్డుకున్న ఆదివాసీ జేఏసీ నాయకులు



*అశ్వాపురం,జూన్15,ప్రభాతవార్త.*

మండలం లోని చింతిర్యాల ర్యాంపు నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను శనివారం మండల ఆదివాసీ జేఏసీ నాయకులు అడ్డుకు న్నారు. రాత్రింబవళ్ళు వందలాది ట్రాక్టర్లు ఇసుక అక్రమంగా తరలిస్తున్నా రెవెన్యూ మైనింగ్ పోలీసు అధికారులు పట్టించుకోకపోవడంతో ఆగ్రహించిన మండల ఆదివాసీ జేఏసీ నాయకులు శనివారం ట్రాక్టర్లను అడ్డుకొని అధికారులకు ఫిర్యాదుచేయగా గోదావరిలోకి ట్రాక్టర్లు వెళ్ళకుండా కందకం తవ్వించారు.గతంలో కందకం తవ్వించిన మరునాడే ట్రాక్టర్లు యధావిధిగా తిరిగాయి.ఈ సారైనా అధికారులు ఇసుక అక్రమతోలకాలను కట్టడి చేస్తారో లేదో వేచిచూడాలి.

# తొర్రూరు వార్త

## ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వ్యక్తి ప్రకాష్

*నెల్లికుదురు,జూన్ 15, ప్రభాతవార్త*



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో మండల స్దాయిలో తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వ్యక్తి దాసరి ప్రకాష్ అని పలువురు కాంగ్రేస్ పార్టీ నాయకులు కొనియాడారు.శనివారం మండల కేంద్రంలో ప్రకాష్ జన్మధిన వేడుకలను పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాసంఘాల సమక్షంలో జన్మధిన కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య,మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద బాస్కర్,కాంగ్రేస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ జిలుకర యాలాద్రీ,బిసి సంఘం నాయకులు గొల్లపెల్లి విజయ్‌బాబు,పెరుమాండ్ల చంద్రమౌళి,యూత్ కాంగ్రేస్ జిల్లా నాయకులు మద్ది రాజేష్,బిఅర్ఎస్ నాయకులు మాదిరి ప్రశాంత్,తూళ్ళ వివేక్,రేవంత్ సైన్యం జిల్లా అధ్యక్షులు గడ్డమీది వేణు,కాంగ్రేస్ నాయకులు దొంతుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

*నెల్లికుదురు,జూన్ 15, ప్రభాతవార్త*

తన ఇంట్లో తాము పనిచేసుకుండగా అకారణంగా మండలంలోని ఎర్రబెల్లిశివారు బడితండాకు చెందిన బాదితురాలు భూక్య శిరీష స్దానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.శనివారం ఆమే విలేకరులతో మాట్లాడుతూ....తన ఇంట్లో ఇంకుడుగుంత నిండటంతో కాలీ చేయడానికిగాను బకీటుతో ఇంకుడు గుంతలోని నీరు తోడి తన ఇంటిముందు ఉన్న సిసిరోడ్డుపై పోస్తున్న క్రమంలో అకారణంగా మా ఇంటికి పక్కనే ఉన్న బిలావత్ బద్రీ,అనిత,భూక్య వెన్నెల తనపై దాడిచేశారని పిర్యాదు చేశామని,అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

*చిన్నగూడూరు, జూన్15,ప్రభాతవార్త*

ఏకో క్లబ్‌లో భాగంగా మండలకేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలలో ఏకో క్లబ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో రామారావు, ఏపివో మాధవి, ఇంచార్జ్ హెచ్.ఎం రెహమాన్‌లు మాట్లాడుతూ భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని చెప్పారు. పాఠశాల సిబ్బంది సుగుణాకర్ నాగేశ్వర్‌రావు, సతీష్, పుష్పలీల, సోని సతీష్‌కుమార్, నాగుల్ మీరా, శ్రీలత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉప్పలమ్మ గుడి గోపురాన్ని కూల్చిన వారిని అరెస్టు చేయాలి

## హిందూ సంఘాలు ధర్నా

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పట్టణంలోని మీనా నగర్‌లో గల భారత్ థియేటర్ ఎదురుగా ఉన్న ఉప్పలమ్మ గుడి గోపురాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయాలని శనివారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు మల్లికార్జున్ మాట్లాడుతూ.. సుమారు 60 సంవత్సరాల నుండి భక్తులు పూజలు నిర్వహిస్తున్నారని, అప్పట్లో పరిసర ప్రాంతాలలో ఉన్న వ్యవసాయదారులు పండించిన ధాన్యాన్ని అమ్మవారికి నైవేద్యంగా వండిపెట్టి బోనం సమర్పించేవారని గుర్తు చేశారు.. దేవాలయాల కమిటీ ఆధ్వరనంయలో ఆదివారం పట్టణ ప్రజలందరూ ఉప్పలమ్మ గుడి దగ్గరికి వచ్చి దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని ప్రతి ఒక్కరూ తీర్థ ప్రసాదాలు స్వీకరించి భోజన తాంబూలాలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి



పట్టణ అధ్యక్షుడు కేమోజు మల్లికార్జున్, పోలా శ్రీనివాస్ గోప్త, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నాపురం శ్రీశైలం, హిందూ దేవాలయాల పరిరక్షణ సభ్యులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, పూస శ్రీనివాస్, దేవరకొండ నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

### -సీపీఎం పార్టీ ర్రాష కార్యదర్శి వర్గ సభ్యుడు వీరయ్య

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:






కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం సీపీఎం పార్టీ భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్‌లో రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గతం కంటే ప్రజా ఆదరణ తగ్గిందని, సీట్లు తగ్గినాయని, తగ్గడానికి కారణాలు బీజేపీ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తవుతున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నరసింహా, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన బీసీ నేత జూకంటి ప్రవీణ్

రాజాపేట ప్రభాతవార్త:



సీనియర్ జర్నలిస్ట్ తిప్పారం కనకయ్య మాతృమూర్తి తిప్పారం పార్వతమ్మ ఇటీవల మరణించగా శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, జర్నలిస్టు సంఘ నేతలు చీర మహిపాల్, మీస వెంకటేశంలతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పేదరికాన్ని సైతం లెక్కచేయకుండా తాను నమ్ముకున్న జర్నలిజం ద్వారా సమాజ హితం కోసం పాటుపడుతున్న తిప్పారం కనకయ్య కుటుంబానికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు అండగా ఉంటాయన్నారు

# మహిళా సంఘం ఆధ్వర్యంలో బడిబాట

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని వర్కట్‌పల్లి గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం మహిళా సంఘం ఆధ్వరనంయలో బడి-బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని, విద్యార్థుల కోసం పాఠశాలలో కల్పించే సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మీసాల సంధ్య, ఉపాధ్యాయులు మహేశ్వర్, శ్రీనివాస్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో నారీశక్తి మహిళల సామూహిక పారాయణం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు, పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాళ్ల పద్మ, బిర్రు భాగ్యలక్ష్మి, రాపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత భాయి, బచ్చలి అనిత, చామకూర అరుణ, బి.హిమ వర్షా, చిన్నం జయశ్రీ, మోక్ష తదితరులు ఉన్నారు. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.



## ఆల్ స్టార్ గేమింగ్ సిటీని ప్రారంభించిన వరంగల్ ఎంపి

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

వరంగల్ జూన్ పాకలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ స్టార్ గేమింగ్ సిటీని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ సరికొత్త క్రీడా వినోదాన్ని పంచేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన గేమింగ్ సిటీ పిల్లలకు, యువతకు ఒత్తిడిని దూరం చేయడంతో పాటు ఎంతో వినోదాన్ని అందిస్తుందని అన్నారు. శరీరానికి మెదడుకు పదునుపెట్టేలా ఇక్కడ క్రీడా ప్రాంగణాన్ని తీర్చిదిద్దారని తెలియజేశారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కిరణ్ జన్మదిన వేడుకలు

ఆలేరు ప్రభాతవార్త:




ఆలేరు మండల కేంద్రం మంతపురి గ్రామానికి చెందిన ఆలేరు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బిసా కిరణ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫన బీర్ల ఐలయ్య సమక్షంలో ఆయన నివాసంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కిరణ్ అభిమానులు స్థానిక ప్రభుత్వ హాస్పటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. తన రాజకీయ జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరపు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ భోగిల సంఖ్యను పెంచాలి

### -సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



దేశవ్యాపతనంగా రైళ్లలో ఉన్న సాధారణ భోగిల సంఖ్యను ఐదుకు పెంచాలని, సాధన సమితి జాతీయ కన్వీనర్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ విజ్ఞప్తి చేశారు. దేశవ్యాపతన కార్యక్రమంలో భాగంగా శనివారం భువనగిరి రైల్వే స్టేషన్‌లో పవన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైళ్లలో ఉన్న సాధారణ భోగిల పెంపు కొరకు ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాలను పంపించడం లక్ష్యంగా గాంధేయ మార్గంలో ప్రజలను చైతన్యం చేస్తూ ఉత్తరాలను పంపిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 60 కోట్ల మంది ప్రయాణికులు రైల్వేల ద్వారా ప్రయాణం చేస్తున్నారని, సాధారణ భోగిలో ప్రయాణించే వారి పరిస్థితి దయనీయంగా, అగమ్య గోచరంగా ఉందని, సాధారణ భోగిలను కనీసం ఐదుకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోజువారి ప్రయాణం చచేసే ప్రయాణికులు శ్రీధర్, చంద్రశేఖర్, రవి, యాకయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమలుకానీ, చేయలేని హామీలు ఇవ్వలేను

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



*లింగాలఘణపురం, జూన్ 15 ప్రభాతవార్త :*
అమలుకానీ, చేయలేని హామీలు నేను ఇవ్వలేనని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లింగాలఘణపురం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, రైతులతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమలుకానీ చేయలేని హామీలు నేను ఇవ్వలేనని తెలిపారు. ఘన్‌పూర్, అశ్వరావుపల్లి రిజర్వాయర్ల నుంచి వచ్చే యాసంగి లోపు అన్ని కాలువల మరమ్మతులు చేపట్టి ప్రతీ గ్రామానికి సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు పెండింగ్ పనులను నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లానని, త్వరలోనే మంత్రి దేవాదుల ప్రాజెక్టుపై సమీక్ష సమావేశం నిర్వహిస్తానని చెప్పారని తెలిపారు. అలాగే మండలంలోని ముఖ్యమైన రోడ్లను జనగామ నుంచి జీడికల్, జీడికల్ నుంచి గుమ్మడవెల్లి, కోడూరు నుంచి చీటూరు, సిరిపురం నుంచి లింగాలఘణపురం, కిష్టాపురం నుంచి నేలపోగుల రోడ్లను పూర్తి చేసుకున్న తరువాత మిగిలిన రోడ్లను పూర్తి చేసుకుందామన్నారు. అన్నిరోడ్లను ఒక్కసారి చేయలేము కాబట్టి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేద్దామని వివరించారు. తరువాత మోడల్‌స్కూల్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే మోడల్ స్కూల్ పనులను పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ పదిహేను రోజులకు ఒకసారి లింగాలఘణపురం మండలకేంద్రానికి వస్తానని, మరో పదిరోజులలో మండల సమావేశం ఏర్పాటు చేసుకుందామని, అప్పుడు గ్రామాల వారీగా సమయం కేటాయించి గ్రామసమస్యలు తెలుసుకుంటానన్నారు. తెలుసుకున్న సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించే విధంగా కృషిచేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్ట పరిహారం అందిస్తాం

**-రైతుల సూచనలను ప్రభుత్వానికి తెలియపరుస్తాం...**
**-అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలి...**
**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*
గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పై రైతులు ఎలాంటి అపోహాలు చెందొద్దని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ పై టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన రైతులతో సమావేశం నిర్వహించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి రహదారులు ఏర్పాటు అత్యంత అవసరమని గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 3 మండలాల పరిధిలోని 13 గ్రామాలలోని రైతుల నుండి భూ సేకరణ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. భూసేకరణ విషయంలో రైతుల యొక్క సలహాలు, సూచనలు తెలుసుకొని ప్రభుత్వానికి నివేధికలు పంపనున్నామని అందుకోసమే రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూ సేకరణ చేయడం జరుగుతుందని అన్నారు. భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల అభీష్టం ప్రకారమే భూసేకరణ చేస్తామని అన్నారు. 350 ఎకరాలు 35 కిలో మీటర్ల దూరంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే వస్తుందని రోడ్డు నిర్మాణం కోసం 45 మీటర్ల వెడల్పు సేకరణ చేయాల్సి ఉన్నదని అన్నారు. గతంలో భూపాలపల్లి జిల్లాలో సింగరేణి ఉపరితల ఘనుల కోసం భూసేకరణ జరిపామని ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగలేదని రైతుల సూచనలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. రైతుల అంగీకారంతో భూ సేకరణ విషయంలో భూముల ధరలు, భూముల పట్టాలలో తప్పులు, కొంతమందికి పట్టాలు లేకపోవడం లాంటి విషయంలో ప్రభుత్వం తరుపున సహకారం అందిస్తామని తెలిపారు. రైతులు తెలిపిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్తామని భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్ట పరిహారం అందిస్తామని అభివృద్ధితో పాటు రైతులకు న్యాయం జరిగేలా చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగీలాల్, నేషనల్ హైవే అధికారులు, మూడు మండలాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

*మొదటి పేజీ తరువాయి :*
రాష్ట్రంలోని జిల్లాలలో ఉన్న పెండింగ్ దరఖాస్తులను త్వరగా ఎలాంటి తప్పిదాలు జరగకుండా వాటిని పరిష్కరించాలంటూ శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లను ఆదేశించారు. సీసీఎల్ఏ మాట్లాడుతూ భూముల మార్కెట్ ధరలను సవరించడానికి మండలాల పరిధిలో ఆర్డీవో చైర్మన్‌గా తహసీల్దార్లు, ఎంపిడివోలు, సబ్ రిజిస్ట్రార్లు సభ్యులుగా కమిటీలు ఏర్పాటుచేయాలని అలాగే పట్టణ ప్రాంతాలలో అదనపు కలెక్టర్లు చైర్మన్ మున్సిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు, జడ్పిసివోలు సభ్యులు కమిటీలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా అనామలీస్ కమిటీ ఏర్పాటు చేయాలని దీనిలో అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, రిజిస్టర్లు సభ్యులుగా ఉంటా రని తెలిపారు. ఈ కమిటీలను త్వరగా ఏర్పాటు చేసి భూముల మార్కెట్ ధరలను సవరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్క రిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వెంకట్‌రెడ్డి, డిఆర్‌వో వై.విగణేష్, ఆర్డీవోలు పరకాల వరంగల్ వెస్ట్ నారాయణ, వెంకటేశ్వర్లు, సంబంధిత తహసీల్దార్లు అధికారులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల చర్యలను విఫలం చేసిన పోలీసులు

*మొదటి పేజీ తరువాయి :*
అదుపులోకి తీసుకున్నారని తెలియజేశారు. వారి వద్ద నుంచి ఒక డీబీబీఎల్ తుపాకీ, నాలుగు కిట్ బ్యాగులు, రెండు వాకిటాకీలు, ప్రేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ ఘటనలో వెంకటాపురం -వాజేడు ఏరియా కమిటీ డిప్యూటీ దళ కమాండర్ రీతా అలియాస్ భద్రితో పాటు ఇద్దరు దళ సభ్యులు, ముగ్గురు మిలీషియా సభ్యులు ఉన్నట్లు, వారు మందుపాతరలను అమర్చ డానికి చేసిన ప్రయత్నాన్ని పోలీసులు విజయ వంతంగా అడ్డుకు న్నారని పేర్కొన్నారు. పట్టుబడిన వారిలో వాజేడు వెంకటాపురం ఏరియా కమిటీ దళ డిప్యూటీ కమాండర్ కారం భద్రి అలియాస్ రీతా, పామేడు ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి అలియాస్ మోతె, బెటాలియన్ సభ్యుడు సోడి విజయ్ అలియాస్ ఇడుమ, మిలిషియా సభ్యులు కుడం దస్రు, సోడి ఉర్ర, మడకం భీమా ఉన్నట్లు వివరించారు. వీరు పలు కేసులు ఉన్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ





నిషేధిత సీపీఐ మావోయిస్టుప ఆర్టీలో పనిచేస్తున్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి, పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవాలని, వారికి ప్రభుత్వం తరుపున పునరావాసం కల్పిస్తామని ఎస్పీ శబరీష్ పిలుపు నిచ్చారు. అంతేకాక నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకు ప్రజలు ఎవరూ సహకరించవద్దని కోరారు.



## ములుగు నూతన కలెక్టర్‌గా టి.ఎస్ దివాకర్



*ములుగు, జూన్ 15, ప్రభాతవార్త :*
ములుగు జిల్లా నూతన కలెక్టర్‌గా టి.ఎస్ దివాకర్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇక్కడ పనిచేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని బదిలీ చేయగా ఆమె స్థానంలో దివాకర్‌ను నియమించారు.

## 17 నుంచి సదరం స్లాట్‌బుకింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలి

*జనగామ టౌన్, ప్రభాతవార్త :*
ఈనెల 17వ తేదీ నుంచి సదరం స్లాట్ బుకింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మొగులప్ప శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈనెల 20, 27, 28 తేదీలలో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నందున జిల్లాలోని అన్ని మీ-సేవా కేంద్రాలలో 17వ తేదీన సదరం స్లాట్ బుకింగ్ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతీ స్లాట్ బుకింగ్ 35రూపాయలు మాత్రమే చెల్లించాలని అంతకంటే ఎక్కువ రుసుము వసూలు చేస్తే సదరు నిర్వాహకులపై చర్యలు తీసు కుంటామన్నారు. రెన్యువల్‌కు 100స్లాట్స్, కొత్తవాటికి మరో 100స్లాట్స్ మొత్తంగా 200స్లాట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. మీ-సేవ ద్వారా స్లాట్‌కు అర్హులైన వికలాంగులు డాక్టర్ రిపోర్ట్స్‌తో ఆధార్‌కార్డు, ఫోటో, మీ-సేవలో స్లాట్ బుకింగ్ చేసుకున్న రశీదులను వెంట తెచ్చుకొని ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించే క్యాంపులకు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గా రాహుల్ శర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను బదిలీ చేస్తూ శనివరం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా జిల్లాకు నూతన కలెక్టర్ గా నియమితులైన రాహుల్ శర్మ నేడు ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్గా పదవి బాధ్యతలు చేపట్టనున్నారు.

## సోలార్ పవర్ సిస్టమ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనంపై నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ పవర్ సిస్టమ్ ను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని అన్ని శాఖల విద్యుత్ బిల్లు జీరో చేసేందుకు విద్యుత్ వినియోగానికి ప్రత్మామ్నయంగా సోలార్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేడు విద్యుత్ వినియోగం అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో సోలార్ విద్యుత్ ఏర్పాటు అవసరత చాలా ఉందని తెలిపారు. టి.ఎస్ రేడ్కో సంస్థ, విద్యుత్ శాఖ సంయుక్తంగా ఆధ్వర్యంలో 65 లక్షల రూపాయల నిధులతో 100 కిలో వాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగాన్ని బట్టి అదనంగా మరో రెండు వందల కిలో వాట్ల సోలార్ పవర్ పానెల్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉద్యోగులు విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని అనవ సరంగా లైట్లు, ఫాన్స్ వేయొద్దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెడ్కో అధికారి మహేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. మల్చూర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి ఆర్థిక సహాయం చేసిన మంత్రి కొండ సురేఖ

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ*



హనుమకొండ రాంనగర్లోని కొండా దంపతుల క్యాంపు కార్యాలయానికి అటవీ పర్యావరణ దేవాదాయ దర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖని కలిసి తమ సమస్యను విన్నవించుకోవడానికి ఒక విక లాంగులు కొండా దంపతుల నివాసానికి రాగా కొండా దంపతుల ఆదేశానుసారం బొల్లం శివ మానవత దృక్పథంతో 3000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి తన మంచి మనసుతో ఉదారతను చాటుకున్నారు.